


# దగాకోర్ పామాయిల్ కాంట్రాక్టర్

ఎఫ్ఎఫ్‌బి ట్రక్కుల్లో నీళ్ళు బురద

చిమ్మచీకట్లో పేట్రేగిపోయిన అవినీతి

రైతు నోట్లో మన్నుకొట్టి బోగస్ తూకాలకోసం నయవంచన

నర్మెట్టకి చేరాల్సిన 4 లారీల్లో నిలువునా మోసం

మొత్తంగా 2టన్నుల అదనపు లాభం

దీని విలువ రూ 40వేలకు పైమాటే

ఇది కోట్లల్లో కుంభకోణం

పెనుబల్లి/ప్రభాతవార్త


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 21, సెప్టెంబర్ 2026 16 పేజీలు





తాకట్టు కుంభకోణంలో "గిల్ట్ నగలు"

దగాకోర్ బులియన్ మార్కెట్

హద్దులు దాటిన వ్యాపారుల అవినీతి

బ్యాంకుల సొమ్ము రూ.కోట్లల్లో లూఠీ

అందులోని ఉద్యోగులే అసలు దొంగలా

దళారీల సప్లయ్‌కోసం పేటలో ప్రత్యేక యంత్రాంగం

దొంగ బంగారం నిజమైతే కఠిన చర్యలు

ఉన్నతస్థాయి విచారణకు రంగం సిద్ధం

## "పుత్తడి" కాదు..

# అది "ఇత్తడి" !?

**అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: ప్రభాతవార్త :** అశ్వారావుపేట "తాకట్టు కుంభకోణం" నేపథ్యంలో మరో ఆసక్తికర అవినీతి భాగోతం ఇప్పుడు విస్తృత ప్రచారంలో ఉన్నది. నిజమెంతో తెలియదుగానీ పట్టణంలోని కొందరు జ్యుయలరీ వర్తకులు..,మరో వడ్డీ వ్యాపారి కలిసి "దొంగ బంగారు వస్తువుల్ని" కొన్ని ప్రైవేటు బ్యాంకుల్లో పెట్టి రూ.కోట్ల దోపిడీకి పాల్పడినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలోని ప్రధాన దళారీ ఆవేశంతో వెల్లడించిన కొన్ని హింట్స్ ఆధారంగా ఈ అనుమానాలు బలపడ్డాయి. వీళ్ళు ఏలూరు,విజయవాడ ప్రాంతాల్లో గిల్ట్ నగలు తయారు చేయిస్తున్నారట. కేవలం 30 శాతం మాత్రమే పసిడితో తత్తిమా 70 శాతం రాగి కలిపిన ఆర్నమెంట్స్‌ని ఇలా తాకట్టు పెట్టి పెద్దమొత్తంలో బ్యాంకుల్ని దగా చేసినట్లు ఒకటొకటే విషయాలు బయటికి వస్తున్నాయి. ఈ పెద్దమనుషులు నేరుగా ఆ ప్రైవేటు బ్యాంకులకు వెళ్ళే ధైర్యం లేక.,పట్టణంలోని కొందరు దళారీల సాయంతో ఈ మోసాలకు పాల్పడినట్లు వెల్లడవుతున్నది.

ఇందుకోసం 30 నుంచి 40 మంది దళారీల టీం ఈ పనులకోసమే ప్రత్యేకంగా పనిచేస్తున్నదట. దొంగ బంగారు వస్తువుల్ని ఆ వర్తకులు తయారు చేయించి తేవడం.,ఈ దళారీలు దర్జాగా బ్యాంకుల్లో తాకట్లుపెట్టేయడం. అక్కడి సిబ్బంది ఎవరూ కనీస పరీక్షలు చేయకుండా ఆ వస్తువుల నాణ్యతా అర్హతలకు మించి హద్దులు దాటి తాకట్టు రుణ మంజూరీలు చేసేయడం.,ఇదీ ఇక్కడ నిర్భీతిగా సాగిన దోపిడీ అంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పనిలో పనిగా ఆ దళారీలు సయితం ఈ లావాదేవీలో ఇంచక్కా లాభపడినట్లు తెలుస్తున్నది. ఉదాహరణకు వస్తువు సమకూర్చిన దొంగ వ్యాపారి

2లో...


2లో...

# డివైడర్‌ను ఢీకొట్టి మంటల్లో కారు.. వైద్యుడు సజీవ దహనం

పిల్లలమర్రి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

మృతుడు ఖమ్మం మమత ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ కాసకుర్తి జగదీష్

ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు..

వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 20(ప్రభాత వార్త ) సూర్యాపేట-ఖమ్మం 365బీబీ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిల్లలమర్రి సమీపంలో ప్రయాణిస్తున్న వోల్వో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారును చుట్టుముట్టడంతో అందులో చిక్కుకున్న వ్యక్తి బయటకు రాలేక సజీవ దహనమయ్యాడు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో

# సివిల్‌లో 'సెలెక్టివ్' వేటు..!




పార్టీ చేసినవారు సేఫ్..

16లో..

డ్యూటీలో ఉన్న ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

అనధికారిక పదోన్నతుల నుంచి అసాంఘిక కార్యకలాపాల ఆరోపణల వరకు..

కొత్తగూడెం ఏరియాలో చర్చనీయాంశం

సివిల్‌లో ప్రక్షాళనకు ఏజీఎం రాజేందర్ కుమార్ శ్రీకారం?

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ విభాగం తం´చూ వివాదాలతో వార్తల్లోకి వస్తోంది. అధికారులకు అనుకూలంగా ఉన్న కొందరికి ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలతో పాటు, వారి అండతో నిబంధనలకు విరు ద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నాయన్న విమర్శలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. తాజాగా విధి నిర్వ హణ సమయంలో జరిగినట్లు చెబుతున్న ఓ 'మందు పార్టీ' వ్యవహారం ఈ ఆరోపణలకు మరింత బలం



కారు డోర్లు లాక్..

# చిన్నారి మృతి

**జూలూరుపాడు ప్రభాతవార్త సెప్టెంబర్ 10:** తెలిసీ తెలియని వయసు.. బుడిబుడి అడుగులు.. ఆడుకుంటూ, నవ్వుతూ ఇంటిల్లిపాదినీ సందడితో నింపాల్సిన నాలుగేళ్ల చిన్నారి తన్విత అనంతలోకాలకు వెళ్లిపోయింది. కారు డోర్లు లాక్ కావడంతో చిన్నారి మృతి చెందిన విషాద ఘటన మండల పరిధిలోని వినోబానగర్ గ్రామంలో ఆదివారం తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగావత్ నవీన్-ఐశ్వర్య దంపతుల పెద్ద కుమార్తె తన్విత మృతి కుటుంబ సభ్యులను కన్నీరు మున్నీరుగా చేసింది.



వినోబానగర్‌లో విషాదం..

కుటుంబంలో తీరని శోకం

సర్పంచ్ నవీన్-ఐశ్వర్య దంపతుల పెద్ద కుమార్తె

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంతాపం, పరామర్శ

2లో...

# "పుత్తడి" కాదు అది "ఇత్తడి" !?

### మొదటి పేజీ తరువాయి..

"పుత్తడి" కాదు అది "ఇత్తడేనా" !?

రూ.లక్ష తెమ్మంటే.,దళారీ మరో రూ.లక్ష అదనంగా తాకట్టుపెట్టుకున్న బ్యాంకునుంచి లాక్కుని ప్రయోజనం పొందినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇందులో అక్కడి బ్యాంకు సిబ్బంది సహాయసహకారాలు లేకుండా ఈ తంతు సాగదనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తిలాపాపం తలోపిడికెడు అన్న చందంగా ఈ భారీ దగాకోర్ వ్యవహారం విచ్చలవిడిగా పేట్రేగిపోతున్నాదా ఏమిటనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఆర్థిక నేరగాళ్ళ పని ఐపోయినట్లేనా**

పై ఆరోపణలన్నీ నిజమైతే కనుక ఇప్పటిదాకా అప్రతిహతంగా నడిచిన సదరు ఆర్థిక నేరగాళ్ళ ఆటలు ఇకపైన కట్టినట్లే అంటున్నారు. ఈ వ్యవహారంలో బ్యాంకుల సందప కొల్లగొట్టబడింది. దీంతో ఉన్నతస్థాయి విచారణకు రంగం సిద్ధమవుతున్నది. జాతీయ స్థాయిగల ఐదుగురు సభ్యుల ఆడిటింగ్ బృందం(ఆర్థిక నిపుణులు) తో పాటు కొందరు ఫోరెన్సిక్ టీంతో కలిసి రికార్డుల్ని జల్లెడపట్టబోతున్నట్లు సమాచారం. ఎవరెవరు గిల్ట్ నగలు తాకట్టుపెట్టారు.,వారి పూర్తి వివరాలేమిటి., వాస్తవానికి ఆ వస్తువులకు ఎంత డబ్బు ఇవ్వవచ్చును.,ఎంత ఇచ్చారు.,పరిధికి మించి లోన్ మంజూరు చేస్తే ఎందుకు చేశారు., ఎవరు చేశారు.,అనే ప్రధాన ప్రశ్నావళితో ఉగ్గుపాలు కక్కించనున్నారని ధృవపడని సమాచారం. ఎవరైతే దళారీలు ఈ దొంగ వస్తువుల్ని తెచ్చి తాకట్టుపెట్టారో.. ముందుగా బ్యాంకు వారు వాళ్ళని పట్టుకుంటే తెరవెనుక కథనడిపిన పెద్దమనుషుల గుట్టురట్టవుతుంది. మాకేం సంబంధం లేదని తప్పుకోవడానికి కుదరదు. బ్యాంకుల్ని మోసం చేసినందుకు వీళ్ళమీదా కేసులు నమోదవుతాయి. ఆరోజు ఎంతో దూరంలో లేదనే తెలుస్తున్నది.

**ఎదురు తిరిగిన దళారీలు**

దళారీలు బ్యాంకుల్లో పెట్టిన తాకట్టు వస్తువులు రెండు రకాలు. పైన పేర్కొన్నట్లుగా ఒకటి దొంగ వస్తువైతే రెండోది బయటినుంచి కష్టమర్లు జ్యువలరీస్ దగ్గర పెట్టిన అసలైన వస్తువులు. ఈరెంటినీ దళారీలచేతలనే బ్యాంకుల్లో పెట్టించారు. ఆ దళారీ.., వర్తకులు అడిగిన దానికి మించి డబ్బు లాగేసుకున్నాడు. ఇప్పుడు దాన్ని రికవరీ చేయడం వర్తకుల వల్లకావడంలేదు. అసలైన నగల తాకట్టు వివరాలు చెప్పమని వర్తకులు డిమాండ్ చేస్తున్నారు. ఆ వివరాలు చెబితే దళారీ అదనపు రుణ బ్యాలెన్స్ తనే చెల్లించాలి. అందుకని వివరాలు వెల్లడించడంలేదట. దీంతో వర్తకులు తల పట్టుక్కూర్చున్నారు. ఇంకా డిమాండ్ చేస్తే దొంగ వస్తువుల సంగతి తేలుస్తానని అడ్డంతిరిగే వివత్కర పరిస్థితుల్ని పాపం వీళ్ళు ఎదుర్కుంటున్నారు. రోజులు గడిచే కొద్దీ మరిన్ని భాగోతాలు వీధినపడనున్నాయి.

# కారు డోర్లు లాక్.. చిన్నారి మృతి

### మొదటి పేజీ తరువాయి..

**ఆడుకుంటూ వెళ్లి.. తిరిగిరాని లోకాలకు..**

చిన్నారులకు లోకం ఇంకా పూర్తిగా తెలియని వయసు. చుట్టూ కనిపించే ప్రతి వస్తువూ ఆట వస్తువులాగే అనిపించే పసితనం. అదే వయసులో తన్విత కారు వద్దకు వెళ్లడం.. కారు డోర్లు లాక్ కావడం.. చివరకు ఊహించని విషాదానికి దారితీసింది. విషయం గుర్తించి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై చిన్నారిని బయటకు తీసి, హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లి కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విషాదం తప్పలేదు.

**ఇంట్లో ఇక ఆ నవ్వులు లేవు..**

తన్విత ఇంట్లో పెద్ద కుమార్తె. తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఎంతో ముద్దుగా ఉండే చిన్నారి ఇక లేదన్న విషయం కుటుంబాన్ని శోకసంద్రంలోకి నెట్టింది. నిన్నటి వరకు ఇంటి ప్రాంగణంలో చిన్నారి అడుగుల చప్పుడు.. బుడిబుడి మాటలు.. ఆటపాటలతో సందడిగా ఉన్న ఇల్లు ఒక్కసారిగా విషాదంతో నిండిపోయింది. చిన్నారి మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారినీ కంటతడి పెట్టించాయి."ఇంత చిన్న వయసులోనే ఇలా వెళ్లిపోయావా..." అంటూ తల్లిదండ్రులు, బంధువుల ఆవేదన చూపరులను కలచివేసింది.

**గ్రామాన్ని కదిలించిన విషాదం**

సర్పంచ్ నవీన్-ఐశ్వర్య దంపతుల పెద్ద కుమార్తె తన్విత మృతి వార్త గ్రామంలో వేగంగా వ్యాపించడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నారి మృతితో వినోబానగర్లో విషాదఛాయలు అలుముకున్నాయి. తమ కళ్ల ముందే ఆడుతూ పెరిగిన చిన్నారి ఇక కనిపించదన్న నిజాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంతాపం..**

కారు డోర్స్ లాక్ కావడంతో చిన్నారి మృతి చెందిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హుటాహుటిన గ్రామానికి వెళ్లి చిన్నారి మృతదేహాన్ని సందర్శించి చలించి పోయారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంతో విలపిస్తున్న చిన్నారి తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, చౌడం నరసింహారావు, పలువురు గ్రామ పెద్దలతో పాటు మండలంలోని పలు గ్రామపంచాయతీల సర్పంచులు విషాదకర సంఘటన పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

**చిన్నారుల భద్రతపై హెచ్చరిక**

ఈ విషాద ఘటన చిన్నారుల విషయంలో వాహనాల వద్ద తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది. కారు లోపలకు చిన్నారులు ప్రవేశించినా, డోర్లు లాక్ అయినా వెంటనే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఘటన చాటిచెబుతోంది.

# సింగరేణిలో ఫిట్టర్ ట్రైనీ పోస్టులకు రాత పరీక్ష

**త96 పోస్టులకు 84 మందికి హాల్‌టికెట్లు..**

**పరీక్షకు 72 మంది హాజరు**

**విజిలెన్స్, సీసీ కెమెరాల నిఘాలో పరీక్ష**



కొత్తగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫిట్టర్ ట్రైనీ, కేటగిరీ-1 పోస్టుల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరిగిన పరీక్షకు 96 ఖాళీలకు గాను అర్హత సాధించిన 84 మందికి హాల్‌టికెట్లు జారీ చేయగా, 72 మంది హాజరయ్యారు. విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమెరాల నిఘా మధ్య పరీక్షను నిర్వహించారు. జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సీ ఏజీఎం మురళీధరరావు, జీఎం (విజిలెన్స్) ఎస్.వి. మురళీధరరాజు పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతుందని, దళారుల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని వారు సూచించారు. పరీక్ష ఫలితాలను ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్‌సైట్‌తో పాటు ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) పి. వేణుగోపాలరావు, డీజీఎం (పర్సనల్) బి. సమ్మయ్య, డీవైపీఎం డి. నాగేశ్వరరావు, విజిలెన్స్ అధికారి ఎం.డి. గౌసుద్దీన్, మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మంజులతో పాటు అధికారులు, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాల అమలులో రాజీ వద్దు

**ఆర్సిహెచ్పి, పీవీకే బంకర్లు, రైల్వే లోడింగ్‌ను పరిశీలించిన డైరెక్టర్**



రుద్రంపూర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో భద్రతా ప్రమాణాల అమలులో రాజీ వద్దని, బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాల సాధనతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డైరెక్టర్ (పి!!పి) కె. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆర్సి హెచ్పి, పీవీకే బంకర్లు, రైల్వే లోడింగ్ ఏరియాను ఆయన పరిశీలించి ఏరియా జీఎం, సంబంధిత అధికారులతో కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్దేశిత ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఓబీఆర్ పనితీరును మెరుగుపరిచి భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. డిస్పాచ్‌లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలని సూచించారు. సంస్థ లక్ష్యాల సాధనకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని డైరెక్టర్ పి!!పి తెలిపారు. కార్యక్రమంలో ఏరియా జీఎం వెంకట రమణ, ఎస్ఓ టు జీఎం గోవిందరావు, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, ఆర్సి హెచ్పి హెచ్ఓడి లింగా తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొట్టి మంటల్లో కారు.. వైద్యుడు సజీవ దహనం

### మొదటి పేజీ తరువాయి..

న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్‌గా పోలీసులు గుర్తించారు. ఆయన మృతి చెందిన విషయం తెలియడంతో ఖమ్మం వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు.. కారు పిల్లలమర్రి సమీపానికి చేరుకున్న సమయంలో అదుపుతప్పి రహదారి మధ్యలోని డివైడర్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే కారులో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో చిక్కుకున్న డాక్టర్ జగదీష్ బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో మంటల్లోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న సూర్యాపేట రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో కారులో డాక్టర్ జగదీష్ ఒక్కరే ఉన్నారా, మరెవరైనా ప్రయాణించారా అనే అంశంతో పాటు కారు అదుపుతప్పడానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**గుర్తుపట్టలేనంతగా దగ్ధమైన కారు**

ప్రమాదం అనంతరం మంటల తీవ్రతకు కారు పూర్తిగా కాలిపోవడంతో తొలుత మృతుడి గుర్తింపులో ఇబ్బందులు ఎదురైనట్లు సమాచారం. అనంతరం పోలీసులు వివిధ ఆధారాల ద్వారా మృతుడిని డాక్టర్ కాసకుర్తి జగదీష్‌గా గుర్తించారు. ప్రమాదానికి అతివేగం కారణమా, వాహనంలో సాంకేతిక సమస్య తలెత్తిందా, డివైడర్‌ను ఢీకొన్న తర్వాత మంటలు చెలరేగాయా అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

**వైద్య వర్గాల్లో విషాదఛాయలు**

ఖమ్మం మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న సమాచారం వైద్య వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఊహించని ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోవడంతో సహచర వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిలో విషాదం నెలకొంది.ఉమ్మడి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు

రవిచంద్ర, మాజీ ఎంపీ నామ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రముఖ వైద్య నిపుణులు డా.కంభంపాటి నారాయణరావు,డా. కూరపాటి ప్రదీప్‌కుమార్, డా.వేము గంగరాజు, డా.వరికూటి సుబ్బారావు, డా.ఎంఎఫ్ గోపీనాథ్, డా.జీవీ,డా.జి.శ్యామ్‌కుమార్, డా.బాబు రత్నాకర్, ఐఎంఏ బాధ్యులు డా.రెహానాబేగం, డా.యలమంచిలి రవీంద్రనాథ్, డా.బొల్లికొండ శ్రీనివాసరావు, డా.శ్రీధర్‌గౌడ్, డా.సురేందర్‌నాథ్ గౌడ్, డా.గట్టినేని సురేష్, డా.విమల అంబటి, డా.పెంట్యాల అసాధారణ్,డా.రాంప్రసాద్ నారగాని, జడ్ ఎస్, జయపాల్ విజయ్‌కుమార్, డా. కేసగాని రాజశేఖర్‌గౌడ్, డా.నిరంజన్‌కుమార్, డా.జీవీ మురళి, డా.మారుతిబాబు, డా.సునీల్ కుమార్ జంగాల, డా.కావ్యచంద్, డా.కేసోజు భరత్‌బాబు, డా.అల్లంపాటి రమేష్‌రెడ్డి, డా.బాలభాస్కర్‌రెడ్డి, డా.ఎంజీవీ ప్రవీణ్, డా.మోపర్తి సురేష్‌బాబు, డా.ఎస్పీవీ కిషోర్‌బాబు, డా.ఎం.నీరజ, డా.సీహెచ్ రాకేష్, డా.సీతారాం, డా.ఆళునే ప్రవీణ్‌కుమార్, డా.శీలం పాపారావు, డా.నైమా సుల్తానా, డా.ఏ.మోహన్, డా.చౌహాన్, ధనాల ప్రసాద్(సుగుణ హాస్పిటల్స్), ఎండీ పాషా(క్యూర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్) తీవ్ర సంతాపాన్ని నెలకొల్పారు.

# గిరిజనుల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

**భద్రాచలం, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త)**

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు, రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తున్నారు.ఆదివారం సాయంత్రం భద్రాచలం డివిజన్‌కు చేరుకున్న ఆయనకు టీపీఎల్ గెస్ట్‌హౌస్‌లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్ఛాలు అందజేసి చైర్మన్‌ను సత్కరించారు.సోమవారం ఉదయం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఆయన దర్శించుకోనున్నారు.అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొని గిరిజనుల సమస్యలను పరిశీలించనున్నారు.ముఖ్యంగా భూములకు సంబంధించిన సమస్యలు, రెవెన్యూ అంశాలపై ఆయన దృష్టి సారించనున్నారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు సమన్వయంతో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, పీఎంఆర్సీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ పాల్గొన్నారు.డీఎస్సీడీవో శ్రీలత, ఏఎస్‌డబ్ల్యూఓ హనుమంతరావు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పినపాక పంచాయతీలో శానిటేషన్ ముమ్మరం



తల్లాడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయతీ లో శానిటేషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు చేపట్టారు స్వయంగా ఆయనే ట్రాక్టర్ నడపగా సిబ్బంది ఇటీవల కురుస్తున్న వర్షాలకు అంటువ్యాధులు ప్రబలకుండా ఉండడం కోసం స్ప్రే చేసే కార్యక్రమాన్ని చేపట్టారు దాదాపు గ్రామంలో ని ప్రతి వీధిలో శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు ప్రజల కూడా శానిటేషన్ పై అవగాహన పెంపొందించుకోవాలని గుర్రం కోరారు

## రేపు ఎమ్మెల్యే మట్టాచే మిర్చి కొనుగోలు ప్రారంభం

తల్లాడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



కోల్డ్ స్టోరేజ్లలో నిల్వ ఉంచిన మిర్చి కొనుగోళ్లను మంగళవారం నుండి మల్లవరం మార్కెట్ యార్డులో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై ప్రారంభించనున్నట్లు వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి వాసాల వెంకటేశ్వర్లు తెలిపారు గతంలో కోల్డ్ స్టోరేజ్ వద్ద కొనుగోలు నిర్వహించే వారిని దానికి భిన్నంగా కోల్డ్ స్టోరేజీల నుండి మల్లారంలోని మార్కెట్ యార్డుకు శాంపిల్స్ తీసుకువచ్చి మిర్చి కొనుగోలు చేయాలని నిర్ణయించడంతో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారని తెలిపారు రైతులు కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్రెటరీ వాసాల తెలిపారు

## పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఉంగరాల ,అద్దంకి

తల్లాడ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



తల్లాడ మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులుగా ఉంగరాల వెంకటేశ్వర్లు అద్దంకి గోపాలకృష్ణ లు ఎన్నికయ్యారు తల్లాడ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో వీరిని ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు అసోసియేట్ అధ్యక్షుడు విజయ్ అమృత్ కుమార్ వెల్లడించారు అలాగే కార్యవర్గ సభ్యులుగా గుజ్జు సరోజిని కాటూరి భాస్కర్ కామిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పడాల సైదులు, ఖమ్మంపా టి శ్రీనివాస్ రావు లను ఎనుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాలు ఎంఈఓ ఎన్ దామోదర్ ప్రసాద్ పాల్గొన్నారు

## తల్లాడల లో లడ్డు ధర లక్ష రూపాయలు



తల్లాడ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

తల్లాడలోని వినాయకుడు లడ్డూ ధర లక్ష 116 రూపాయలు పలికింది చౌదరి నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లడ్డు వేలం వేగా తల్లడుగు చెందిన గుంటుపల్లి సాయికుమార్ తన ప్రత్యర్థి పై లక్షల పదహారు రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు గత 20 సంవత్సరాలు నుండి అదే స్థలంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుండగా ఈసారి లడ్డు ధర లక్షకు చేరుకుంది దీంతో కుటుంబ సభ్యులు బంధువులు సందడి చేశారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహ త్య

పెనుబల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం... మండల పరిధిలోని లంకా శేషయ్య బంజర గ్రామానికి చెందిన గొర్రెపర్తి నాగేశ్వరావు (30) ఆదివారం దగ్గర్లోని పామాయిల్ తోటలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని తండ్రి ఫిర్యాదులు పేర్కొన్నాడు. మృతిని భార్య గతంలో అనారోగ్యంతో మృతి చెందింది. అనంతరం నాటి నుండి నేటి వరకు మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతునికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 20:

వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన ఈసం క్రిష్ణకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అండగా నిలిచారు.వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.4 లక్షల విలువైన ఎల్ఓసీ ను ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈసం క్రిష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి ప్రభుత్వం అందించే వైద్య సహాయాన్ని అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు ప్రభుత్వ వైద్య సహాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ సహాయం అందించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. రూ.4 లక్షల విలువైనఎల్ఓసి మంజూరు చేయించడంలో సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఈసం క్రిష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తమ కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## గంగ ఒడికి గణేశుడు

కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణం చంద్రుపట్ల రోడ్డులో గల బొమ్మరిల్లు, మండల పరిధి వెన్నవల్లి గ్రామాలలో వెలసిన పార్వతి తనయుడు ఐదు రోజులపాటు అనేక పూజలు అందుకుని ఆదివారం గంగమ్మ వడికి చేరాడు . గణనాథుని సేవలో తరించిన భక్త జనులు గణపయ్యకు మేల తాళాలతో, డప్పు వాయిద్యాలతో, రంగులు వెద జల్లుతూ,బాణ సంచా కాల్చుతూ, కోలాటం నృత్యాలతో, ఆడ మగ చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి తమ పురవీధుల గుండా గణపయ్యని ఊరేగింపుగా వెళ్లి మళ్లీ రాబయ్యా అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కల్లూరు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, భక్తులు వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, టెక్నో జిరాక్స్ సెంటర్ రెడ్డి, పుసులూరి శ్రీనివాసరావు దేవ భక్తిని వీర రాఘవ చౌదరి, గోపాల్ వెన్నవల్లి గ్రామం నుండి మాజీ ఎంపీటీసీ సభ్యులు సుబ్బారావు, సత్యం,కోటి ,తిరుపతిరావు, సత్యం, బొమ్మరిల్లు, వెన్నవల్లి గ్రామాల గణనాథుని కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## గొంతు నులిమి వృద్ధురాలి హత్య.

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:



తుర్రం వారిగూడెం గ్రామానికి చెందిన జర్పుల సువాలి (60) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు.గుర్తుతెలియని దుండగులు ఆమె గొంతు నులిమి హత్య చేసి, ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరించారు.ఘటనతో గ్రామంలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.హత్యకు గల కారణాలు,నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ మహిళ మృతి

టేకులపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

ఇల్లెందు కొత్తగూడెం ప్రధాన రహదారిపై టేకులపల్లి మండలం సాయన్నపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం వాహనంపై వెనుక కూర్చున్న మహిళ లారీ వెనక టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది ఆమె భర్తకు స్వల్పంగా గాయాలు అయ్యాయి ఇల్లందు మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గుగులోతు ఉమా ఆమె భర్త మోహన్ కుమార్తె తో కలిసి ఉండగా ఈ ప్రమాదం జరిగింది వారిని ఉంటావుటిన చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు

## జమాయమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న కట్టా, పోట్రు

కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త

మండల పరిధిలోని పాత ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల జమాయమ్మ శనివారం పిడుగుపాటుతో మృతి చెందిన విషయం తెలిసిందే





ఆదివారం ఆమె నివాసమైనటువంటి ఎర్ర బోయినపల్లి గ్రామంలో ఆమె అంత్య క్రియల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్రు ప్రవీణ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పుసులూరి శ్రీనివాసరావు మాజీ ప్రజా ప్రతినిధులు ఆమె నివాస గృహం వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆమె అంత్య క్రియల్లో పాల్గొన్నారు. జమాయమ్మ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపి వారికి ప్రగాఢ సానుభూతి నీ, సంతా పాన్ని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు, పుసులూరి శ్రీనివాసరావు, రాము మాజీ ప్రజా ప్రతినిధులు ప్రవీణ్ అభిమానులు, దేవభక్తిని వీర రాఘవ చౌదరి , గోపాల్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మధిర సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మద్యం మత్తులో భార్యతో గొడవపడి చనిపోతానంటూ బెదిరించి గుర్తు తెలియని రైలు కింద పడి వ్యక్తిఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం దెందుకూరు శివారులో జరిగింది. మధిర రైల్వే జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మధిర మండలం దెందుకూరు గ్రామం వైయస్సార్ కాలనీకి చెంది న షేక్ మీరా సాహెబ్ (59)అధికంగా మద్యం సేవించి ఇంటి వద్ద తన భార్యతో తాను చనిపోతానని చెప్పి ఇంటి సమీపంలోని రైల్వే ట్రాక్ వైపు వెళ్లినట్లు తెలిసింది.అనంతరం రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తుతెలియని గూడ్స్ రైలు ఢీకొనడం వలన ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన మీరా సాహెబ్‌ను అతని భార్య కుమారుడు చికిత్స నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు వారు తెలిపారు ఈ సంఘటనపై ఖమ్మం రైల్వే ఎస్ఐ శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు ఆదేశాల తో కేసు నమో చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ సి తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించామని ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధల నడుమ వరసిద్ధి వినాయక నిమజ్జనోత్సవం

**ఐదు రోజుల పూజలకు ఘనంగా ముగింపు.. ప్రధాన వీధుల్లో కన్నులపండువగా శోభాయా త్ర చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్ష ణ భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ**





బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని చింతల



బజార్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వరసిద్ధి వినాయక స్వామివారి ఐదు రోజుల పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజున నిర్వహించిన నిమజ్జనోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొల్పింది. స్వామివారి లడ్డు వేలంపాటి నిర్వహించారు ఈ లడ్డూ వేలం ఆద్యంతం పోటాపోటీగా జరిగింది చివరికి గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రంగు ప్రసాద్ 6000 రూపాయలకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. నిమజ్జనోత్సవంలో భాగంగా వినాయక స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తుల నామస్మరణలు, జైజైకారాల మధ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. యువత, చిన్నారులు, మహిళలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు గణపతి నామస్మరణలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ, భక్తి గీతాలకు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను గ్రామస్థులు అభినందించారు. శోభాయాత్ర అనంతరం నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కోలాట బృందానికి ఘన సన్మానం

**కళా ప్రదర్శనతో జన్మాష్టమికి మరింత శో భ కృష్ణం వందే జగద్గురుం కోలాట బృందానికి ఘన సన్మానం తోకల రమేష్ శిష్య బృందం సేవలను అభినందించిన శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి**



సారపాక, ప్రభాతవార్త:

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడంలో తమ అద్భుతమైన కోలాట ప్రదర్శనతో సహకరించిన ˆకృష్ణం వందే జగద్గురుం కోలాట బృందం సభ్యులకు ఘన న ˊ న ా ్ర న ˊ ం నిర్వహించారు. గాంధీనగర్-సారపాకలోని శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేసి కళాకారులను సత్కరించారు. భక్తి.. సంప్రదాయం.. సంస్కృతికి ప్రతీకగా కోలాటంశ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో గురువు తోకల రమేష్ ఆధ్వర్యంలోని శిష్య బృందం ప్రదర్శించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ కళకు అద్దం పట్టేలా కళాకారులు సమన్వయంతో ప్రదర్శన నిర్వహించడంతో ఉత్సవ ప్రాంగణం భక్తి భావంతో కళకళలాడింది. కోలాట ప్రదర్శన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఉత్సవాలకు మరింత శోభను తీసుకువచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కోలాట బృందం సభ్యులను ఘనంగా సన్మానించి వారి కళా సేవలను అభినందించారు. సంప్రదాయ కళలను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి, ఆచారాలను భావితరాలకు అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. జన్మాష్టమి వేడుకల్లో కళాకారులు ప్రదర్శించిన ప్రతిభ, భక్తి భావం, సమన్వయం అభినందనీయమన్నారు. కళను గౌరవించడం, కళాకారులను ప్రోత్సహించడం, సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కళా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ అభినందన సభలో ఆలయ కమిటీ సభ్యులు గల్లా నాగభూషయ్య, బొడ్డు నరసింహారావు, బండారు సత్యనారాయణ, పిడుగు కొండలరావు, కోయగూడెం గ్రామ సర్పంచ్ కొండమ్మ-కొండలరావు, వలసపల్లి కృష్ణారావు, ఏరుకొండ చంద్రావు, మల్లంపూడి గణేష్, జక్కుల కిషన్, లంకెపల్లి వెంకన్న, పొల్ల శ్రీనివాస్, తాటికాయల సతీష్, మెండే చంద్రశేఖర్, గల్లా రామకృష్ణ, మెండే రామారావు, ఆకుమల్ల రామకృష్ణ, పోల్నేడి పాండురంగారావు, గంగినేని వీరాంజనేయులు, బానోత్ సక్రు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా దీపోత్సవం



సారపాక, ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మమ్మ కాలనీలో టీమ్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు. అనంతరం శ్రీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. వేలాది దీపాలను ఒకేసారి వెలిగించడంతో మహాలక్ష్మమ్మ కాలనీ అంతా దీపకాంతులతో మెరిసిపోయింది. పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించిన భక్తులు విఘ్నాలను తొలగించి, ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీమ్ త్రిశూల్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల సామూహిక భాగస్వామ్యంతో దీపోత్సవం వైభవంగా సాగింది.




## చిన్నారులకు నోట్‌బుక్స్ పెన్నులు పంపిణీ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 20)



దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల ట్రస్ట్ ద్వారా గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని పెద్ద నల్లబెల్లి కె. లక్ష్మీపురం గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద చిన్నారులకు విద్యా సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి ఆధ్వర్యంలో 80 మంది చిన్నారులకు15 వేల రూపాయల విలువచేసే నోట్‌బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు శివనాగ స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు విద్యకు ప్రాధాన్యత నిచ్చే కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమాలో కనుబుద్ది దేవా రెండ్నేడ్ల ప్రభాకర్ రెడ్డి మహేష్ బాబు నవీన్ రెడ్డి పండు బాబు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పోదెం

మ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 20)



మాజీ శాసనసభ్యుడు పోదెం వీరయ్య మండలంలో ఆదివారం పర్యటించి ఇటీవల మృతి చెందిన పలువురి కుటుం బాలను పరామర్శించారు లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్ది రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని సీతానగరం గ్రామానికి చెందిన టీడీపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు తల్లి స్వరాజేశ్వరమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని అలాగే నల్ల మల్లికార్జునరావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పోదెం వీరయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు దుమ్ముగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరెడ్డి సీతారామారావు అనారోగ్యానికి గురయ్యాడు దీంతో దుమ్ముగూడెం గ్రామం వెళ్లి సీతారామారావును పరామర్శించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ జిల్లా కార్యదర్శిలు లంక అబ్బులు వాసిరెడ్డి సాంబశివరావు వీరమాచినేని వినిల్ డీసీసీ మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్ కనుబుద్ది దేవా మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సిద్ది ప్రవీణ్ పర్ణశాల పంచాయతీ ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ సీనియర్ నాయకులు నటరాజస్వామి గద్దం బాలాజీ కెల్లా శేఖర్ లంక శివ లంక రాంప్రసాద్ డింగి సందీప్ రెడ్డి సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వాసం రాంకుమార్ లంక సంపత్ కోర్స రాఘవ పాయం మారయ్య శేఖర్ కాగితాల శివ విష్ణు పాల్గొన్నారు

## కవితా పఠనానికి అక్షర కిరీట్టి బిరుదు

దుమ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 20



)భద్రాద్రి కవితా పండుగలో భాగంగా ఎటపాక మండలంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనంలో దుమ్ముగూడెం మండలం జెడ్. వీరభద్రాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న బోళ్ల మంగవేణి పాల్గొని కవితా పఠనం చేశారు ఎటపాకలోని డాక్టర్ పాలరాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆమె ˆనేటి సమాజ స్థితి-పరిస్థిత్తి అనే కవితను ఆలపించారు సమాజంలోని ప్రస్తుత పరిస్థితులు సామాజిక విలువలు ప్రజల జీవన విధానాలను ప్రతిబింబించేలా ఆమె కవితను వినిపించారు కవితా పఠనానికి గుర్తింపుగా శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆమెను సన్మానించి ˆఅక్షర కిరీట్టి బిరుదుతో ప్రశంసాపత్రం అందించి సత్కరించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమె సాహిత్య సేవలను అభినందించారు కార్యక్రమంలో కవులు సాహితీవేత్తలు సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన ఖమ్మం అర్బన్ మండల క్రీడోత్సవాలు

### విజేతలకు బహుమతి ప్రధానం

### ఏ ఎం ఓ ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం

**ఖమ్మం అర్బన్, (ప్రభాత వార్త )**

గత మూడు రోజులుగా న్యూ విజన్ పాఠశాల క్రీడా మైదానంలో ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ విజయవంతంగా ముగిశాయని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యని కృష్ణయ్య కన్వీనర్ అబద్ అలీ తెలియజేశారు .ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లేవల్లోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, అండర్ 14, 17 , బాల బాలికలు మొత్తం 1712 మంది పాల్గొని పండగ వాతావరణంలో స్పోర్టివ్గా ఆడారని వారు తెలియజేశారు . ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం చేయుటకు ముఖ్యఅతిథిగా, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి యాస రామారావు, న్యూ విజన్ స్కూల్ డైరెక్టర్స్ , కార్తీక్ , స్ఫూర్తి, హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు క్రీడాకారులను ఉద్దేశించి ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ క్రీడల ద్వారా స్పోర్ట్స్మెన్, మానసిక శారీరక,ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని




ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని ఆశీర్వదించారు .విజేతల వివరాలు..కబడ్డీ అండర్ 17 బాయ్స్ విన్నర్స్ జి హెచ్ఎస్ ఎన్ ఎస్ సి కాలనీ, రన్నర్స్ గోర్కె పబ్లిక్ స్కూల్, అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ విన్నర్స్ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ టేకులపల్లి, రన్నర్స్ ఇగ్నైట్ స్కూల్, అండర్ 17 ఇయర్స్ విన్నర్స్ జి హెచ్ ఎస్ ఎన్ఎస్సి కాలనీ, రన్నర్స్ డైట్ ఖమ్మం,వాలీబాల్,అండర్ 14 ఇయర్స్ బాయ్స్ విన్నేర్స్ శ్రీ విద్యానికేతన్ , రన్నర్స్ న్యూ విజన్ స్కూల్, అండర్ 17 ఇయర్స్ బాయ్స్ విన్నేర్స్ జిహెచ్ఎస్ నాయాబజార్, రన్నర్స్ బ్లూమింగ్ మైండ్ స్కూల్, అండర్ 17 ఇయర్స్ గర్ల్స్ విన్నేర్స్ బ్లూమింగ్ మైండ్ స్కూల్ ,రన్నర్స్ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ టేకులపల్లి, అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ బ్లూమింగ్ మైండ్ స్కూల్ రన్నర్స్ గోర్కె స్కూల్, ఖోఖో విజేతలూ అందరు 14 ఇయర్స్ బాయ్స్ విన్నేర్స్ బ్లూమింగ్ మైండ్ ,రన్నర్స్ శ్రీ విద్యానికేతన్, అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ విన్నేర్స్ బ్లూమింగ్ మైండ్, రన్నర్స్ పాండురంగాపురం, అండర్ 17 ఇయర్స్ బాయ్స్ విన్నర్స్ బ్లూమింగ్ మైండ్ అండ్ ఎస్ ఎఫ్ ఎస్, అండర్ 17 ఇయర్స్ గర్ల్స్ విన్నర్స్ బ్లూమింగ్ మైండ్ అండ్ జడ్పిహెచ్ఎస్ పాండురంగాపురం, ఓవరాల్ ఛాంపియన్ షిప్ బ్లూమింగ్ మైండ్ స్కూల్, ముగింపు కార్యక్రమం వరకు ఉండిన మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, విజయ కుమారి, మరియు పిడి పిఇటిలు నాగేశ్వరరావు, నరసయ్య కోకో నేషనల్ రేఫరి, సత్యనారాయణ కబడ్డీ నేషనల్ రేపరీ, మరియు ఆర్గనైజింగ్ పిడీలు సంపత్ కుమార్ వెంకటేశ్వర్లు శంకర్ తులసి ప్రైవేట్ స్కూలు పిఈటి ,పి డి లు పూర్తి సహకారం అందించి టోర్నమెంట్ విజయం కావడానికి సహకారం అందించిన అందరికీ సెక్రటరీ బి కృష్ణయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్న దానం మహా దానం : శెట్టి రంగారావు

**ఖమ్మం అర్బన్,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త )**

అన్ని దానాల కల్లా అన్నదానం మహాదానం అని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు అన్నారు. ఆదివారం ఖమ్మం రాపర్తి నగర్ 58 వ డివిజన్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 22 సంవత్సరాల నుండి జరుగుతున్న శ్రీ గణేష్ ఉత్సవ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని, ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1500 కు పైగా భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,



అన్నదాన కమిటీ విరాళ దాతలు వార్డు ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.. బండారుపల్లి గంగాధర్ దంపతులు, తిరుక్కోవాలురి నరసింహస్వామి దంపతులు, మద్ది వెంకటరెడ్డి దంపతులు, బోయపోతుల జనార్దన్ దంపతులు, బానోతు బావ్ సింగు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, ఆకుతోట ఉపేందర్, చిలకా కోటయ్య, కొప్పుల మాధవరావు, తాళ్లూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, ఏటుకూరి కోటేశ్వరరావు, ధర్మపురి లక్ష్మీనారాయణ, సుంకర నాగరాజు, అప్పనబోయిన వెంకటనారాయణ , జవ్వాజి శ్రీనివాసరావు, పిల్లలమర్రి లక్ష్మినారాయణ, తాటికొండ నారాయణ,బచ్చు మధు, సముద్రాల శ్రీనివాసరావు, ఉమా, సులోచన, సత్యవతి, సవిత, ఉష మరియు శేష మణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవనంపై అవగాహనతో పాటు పర్యావరణ పరిరక్షణ

**ఏన్కూరు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

: ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు పర్యావరణ పరిరక్షణను సామాజిక బా ధ్యతగా తీసుకొని ముందుకు సాగుతున్న జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర బృందం ఆదివారం ఏన్కూరులో ప్రత్యేక యోగా కార్యక్రమంలో పాల్గొంది. ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో ఏన్కూరు యోగా బృందం ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. యోగా ట్రైనర్ వేల్పుల బోస్ ఆధ్వర్యంలో జూ లూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులు,ఏన్కూరు యోగా సాధకులతో కలిసి సూక్ష్మ వ్యాయామాలు సూర్య నమస్కారాలు.. వివిధ యోగాసనాలు.. శ్వాసాభ్యాసాలు..ధ్యానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కరమైన జీవన విధానంపై పలు అంశాలను వివరించారు.ఆరోగ్యానికి యోగా.. సహజ ఆహారం కీలకం :ఈ సందర్భంగా వేల్పుల బోస్ మాట్లాడుతూ.. ఆరోగ్యం అంటే కేవలం అనారోగ్యం లేకపోవడం మాత్రమే కాదని..మ న ఆహారం..శారీరక శ్రమ..ఆలోచనా విధానం..ప్రకృతితో మనకున్న అనుబంధం కూడా ఆరోగ్యకరమైన జీవనంలో భాగమని అన్నారు.జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్రలో యోగా..నడక.. ధ్యానంతోపాటు సహజ ఆహారం..ప ర్యావరణ పరిరక్షణ..ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.పుట్టినరోజున ఒక మొక్క నాటాలి :పుట్టినరోజు వేడుకలకు ఆరోగ్యకరమైన, పర్యావరణహితమైన రూపాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో తమ బృంద ము ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తోందని బోస్ తెలిపారు.“పుట్టినరోజున ఒక మొక్క నాటాలి..ఆ మొక్కతో పా టు మన జ్ఞాపకం కూడా పెరగాలి“అనే ఆలోచనతో పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటి..దాని సంరక్షణ బాధ్యత తీసుకునేలా ప్రజలను ప్రోత్స హిస్తున్నామని తెలిపారు..అదే విధంగా మైదాతో తయారు చేసిన కేకులకు బదులుగా సహజమైన పండ్లతో ఫ్రూట్ కేక్ తయారు చేసి వేడుకలు నిర్వహించే విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.వేడు కల్లో ఆనందంతోపాటు ఆరోగ్యం. .ప్రకృతి పట్ల బాధ్యత ఉండాలన్నదే తమ ఉద్దేశమన్నారు.సహజ ఆహారానికే ప్రాధాన్యం :జంక్ఫుడ్..కూల్డ్రింక్స్..అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి పండ్లు.. కూరగాయలు.. ఆకుకూరలు.. మొలకలు..పప్పులు..గింజలు వంటి సహజ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.నిత్య జీవితంలో యోగా..నడక..ధ్యానాన్ని భాగం చేసుకోవాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి :పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు శుభకార్యాలు..విందులకు వెళ్లేటప్పుడు స్టీ ల్ ప్లేట్లు..స్టీల్ వాటర్ బాటిళ్లు వెంట తీసుకెళ్లి వినియోగించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని బోస్ తెలిపారు.ఒక్కసారి ఉపయోగించి పడేసే వస్తువులకు బదులుగా పునర్వినియోగించగల వస్తువులను వినియోగిం చాలని సూచించారు.సాత్విక అల్పాహారం అందజేత :జూలూరుపాడు నుంచి వచ్చిన ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులకు ఏన్కూరు యోగా సభ్యులు సాత్విక అ ల్పాహారం అందించారు. నానబెట్టిన పల్లీలు..పెసలు.. ఖర్జూరం..కీరదోస..బీట్రూట్..క్యారెట్..కాకరకా య..జీడిప ప్పు..బాదం తదితర సహజ ఆహార పదార్థాలతో అల్పాహారం ఏర్పాటు చేశారు. వేల్పుల బోస్కు ఘన సన్మానం :కార్యక్రమం సందర్భంగా యోగా ట్రైనర్ వేల్పుల బోస్ను ఏన్కూరు యోగా బృందం ఘనంగా సన్మానిం చింది. ఆరో గ్యం..సహజ ఆహారం..పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ జూలూరుపాడు



ఆరోగ్య జీవన యాత్ర బృం దం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఏన్కూరు యోగా సభ్యులు అభినందించారు.“ఒక్కరి ఆరోగ్యం నుంచి కుటుంబ ఆరోగ్యం..కుటుంబ ఆరోగ్యం నుంచి సమాజ ఆరోగ్యం,సమాజ ఆరోగ్యం నుంచి ప్రకృతి పరిరక్షణ“అనే భావనతో రెం డు ప్రాంతాల యోగా బృందాలు కలిసి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏన్కూరు యోగా బృందం సభ్యులు మేడా ధర్మారావు,దేవిశెట్టి చిట్టిబాబు,వందనపు ముత్యం,చిత్తరి బాబురావు,వడ్డెం రామారావు,పిన్ని వెంకటనరసయ్య,బానోతు నరసింహారావు,పొన్నం హరికృష్ణ, దొరబాబు,జలసాని శ్రీనివాస్రావు,నవీన్, వెంకట్,నరేష్, మురళి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## వెంకటసాయినగర్ గణేష్ లడ్డు రూ.12వేలు



**కారేపల్లి : సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

కారేపల్లి వెంకటసాయినగర్ లో ఆదివారం గణేష్ లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బానోత్ లక్ష్మన్ రూ. 12116 లడ్డూను దక్కించుకున్నారు. కలశం పట్టువస్త్రాలు బానోత్ సక్రాం రూ. 2600 దక్కించుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కాలనీలో ఉదయం నుండి సందడి నెలకొంది. కాలనీ మహిళలకు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. గణేష్ మండపం వద్ద దాత చందావత్ నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు. నిమజ్జనం సందర్భంగా జరిపిన ఊరేగింపు లో కాలనీ యువతి యువకులు, మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. పాత శివాలయం వద్ద అన్నదానం కారేపల్లి పాత శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపము వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానాన్ని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ) ప్రారంభించారు.

## గిరిజన దర్బార్కు అధికారులు సకాలంలో హాజరు కావాలి



**భద్రాచలం, సెప్టెంబర్ 20(ప్రభాత వార్త):**

భద్రాచలం ఐటీడీఏ, సబ్కలెక్టర్ కార్యాలయాల్లో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్, డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు. అధికారులు ఉదయం 10.30 గంటలకు సంబంధిత కార్యాలయాల సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

## మహా అన్న ప్రసాద కార్యక్రమానికి పోలీసు అధికారులు హాజరు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 20 సెప్టెంబర్:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా గౌతంపూర్ 8 ఇంక్లైన్‌లోని శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామివారి మండపం వద్ద ఆదివారం నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, కొత్తగూడెం ట్రాఫిక్



ఎస్ఐ ప్రవీణ్, టూటౌన్ ఎస్ఐ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమ నిర్వాహకులు పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తి వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ... శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. మహా అన్న ప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన పోలీసు అధికారులకు, భక్తులకు, అలాగే కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

### సామగ్రి, ఒరిజినల్ సర్టిఫికెట్లు బూడిద

**పాల్వంచ, సెప్టెంబర్ 20,(ప్రభాత వార్త):**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు గ్రామంలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మొహమ్మద్ ముబీన్ ఇంట్లో సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో భారీ శబ్దం వినిపించడంతో పక్కింటి మహిళ బయటకు వచ్చి చూడగా, అప్పటికే ఇంట్లో



మంటలు ఎగిసిపడుతున్నాయి. వెంటనే ఆమె ముబీన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. కొత్తగూడెం నుంచి ఫైర్ ఇంజన్ చేరుకునేలోపే ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, సామగ్రి, పిల్లల ఒరిజినల్ విద్యా సర్టిఫికెట్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్‌లో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**పాల్వంచ, సెప్టెంబర్ 20,(ప్రభాత వార్త):**

పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్‌లో ఆదివారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి బాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున శ్రీ సత్యసాయి సేవా కమిటీ ఆధ్వర్యంలో సుప్రభాతం, ఓంకార నాదం, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చీకటి రామారావు, రాయపూడి సత్యం, చిరునోముల బిందు తదితరుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు. తదుపరి శ్రీ ఈశ్వర్ గణేష్



మహల్ మండపంలో సుమారు 25 మంది విద్యార్థినీ, విద్యార్థులతో సరస్వతీ మాత పూజను వేద పండితుడు నాని శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెన్ను, పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. అనంతరం శ్యామల గోపాలం సొసైటీ ఫౌండేషన్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ృ మాట్లాడుతూ, గత 60 సంవత్సరాలుగా వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామివారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సేవాభావం పెంపొందడంతో పాటు విద్యార్థుల్లో మంచి విలువలు, భక్తి భావన అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణ, అధ్యక్షుడు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ృ, క్వాలిటీ ప్రింటింగ్ ప్రెస్ అధినేత దాసరి కిరణ్ కుమార్, చిరునోముల ప్రసాద్, కంటాల రిత్విక్, సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, విద్యార్థులు, మహిళా భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## వినాయక ఉత్సవాల్లో భక్తి.. ఐక్యత

**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**

ఎస్కేటీ గ్రాండియర్ వన్ అపార్ట్మెంట్‌లో ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణపతి పూజలు, ప్రసాద పంపిణీతో అపార్ట్మెంట్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చివరి రోజు గణపయ్యను భక్తుల జయజయధ్వానాల మధ్య భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. మహిళలు, చిన్నారులు పాటలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆదివారం అపార్ట్మెంట్ నిర్వాహకులు అల్పాహారం, మధ్యాహ్న భోజనాలను ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ప్రాంగణంలో సందడి చేశారు. ఐదు రోజుల వేడుకలు అపార్ట్మెంట్ వాసుల్లో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పాయి. గణపయ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు.



## వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న వనమా రాఘవేందర్ రావు.

**పాల్వంచ, సెప్టెంబర్ 20,(ప్రభాత వార్త) :**

వినాయక నవరాత్రుల సందర్భంగా ఆదివారం పాత పాల్వంచ, కొత్త పాల్వంచ ప్రాంతాల్లోని వివిధ డివిజన్లలో నిర్వహించిన వినాయక మండపాల పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వనమా రాఘవేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత పాల్వంచ ఆర్టీ కాలనీ వినాయక మండపం, గొల్ల బజార్ జీబీ యూత్ వినాయక మండపం, కిల్లారు గ్రౌండ్ వినాయక మండపం, కాంట్రాక్టర్స్ కాలనీ వినాయక మండపంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి శ్రీ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక పెద్దలు, మహిళలు, యువ నాయకులతో కలిసి వరసిద్ది వినాయక మండపంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రోగ్రెసివ్ గుర్తింపు పొందిన గురుకుల ఉపాధ్యాయుల సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు

**పాల్వంచ, సెప్టెంబర్ 20,(ప్రభాత వార్త):**

ప్రోగ్రెసివ్ గుర్తింపు పొందిన గురుకుల ఉపాధ్యాయుల సంఘం (పీఆర్‌జీటీఏ) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకుల ఉపాధ్యాయుల జిల్లా కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో నిర్వహించిన జిల్లా కమిటీ నిర్మాణ సమావేశంలో 24 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా కొప్పుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నల్లమల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాస్ రెడ్డి, సహ అధ్యక్షురాలిగా దాసరి సరిత, అధ్యక్షుడిగా గంగావతి వెంకటేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె. మేరీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బాలాజీ, వి. గోపి, ఎ. బాపాలను ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని గురుకుల విద్యాసంస్థల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌జీటీఏ ఆధ్వర్యంలో నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఉమ్మడి గురుకులాల సాధారణ డైరెక్టరేట్ ఏర్పాటు, పద్దు ద్వారా జీతాల చెల్లింపు, ఆరోగ్య కార్డుల జారీ, సంరక్షకుల నియామకం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌జీటీఏ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నిర్మలానందం, ఉప్పు అశోక్, రామకృష్ణారెడ్డి, కమటం నాగేశ్వరరావు, పానుగంటి విజయ్, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, వగుడాల నరసింహ, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా కమిటీ ఏర్పాటుతో జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మరింత సమర్థవంతంగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.



## వేల దీపాల వెలుగుల్లో విరాజిల్లిన గణనాథుడు

### ఘనంగా సహస్ర దీపోత్సవం..

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగినేని రెడ్డిపాలెం గ్రామంలోని శాంతి స్కూల్ సెంటర్‌లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సహస్ర దీపోత్సవాన్ని నిర్వహించగా, దీపాల వెలుగులతో ఉత్సవ ప్రాంగణం భక్తిమయంగా మారింది. గణపతి నామస్మరణలు, భక్తుల సందడితో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు సహస్ర దీపోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సహస్ర దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గణనాథుడి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

## కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పెనుపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరుకానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరిస్తూ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా ముందుగానే చేరుకుని తమ భాగస్వామ్యాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**దుమ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 20)**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో వినాయక మండపంలో కొలువైన విగ్నేశ్వర స్వామికి గత ఐదు రోజులుగా విశిష్ట పూజలు నిర్వహించి గణనాథుడి ఊరేగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు గ్రామంలోని యువత చిన్నారులు విగ్నేశ్వర మండపాన్ని నిర్మించారు తొలుత స్వామివారి లడ్డూ పాటను ఉయ్యూరు సామి రెడ్డి కుటుంబ సభ్యులు రూ.3,001 లకు దక్కించుకున్నారు అనంతరం వినాయకుడి ఊరేగింపు డప్పు వాయిద్యాలతో పాటలతో నిర్వహించి సమీప చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో చిన్నారులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

## చిన్నగోపతి గ్రామంలో అన్నదానం...



**.కొణిజర్ల సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:**

మండల పరిధిలో గల చిన్నగోపతి గ్రామంలోని బీసీ కాలనీలోనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద తమ్మిశెట్టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తమ్మిశెట్టి మహేష్ ఆయన తండ్రి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రజలందరూ వినాయకుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, మేము పుట్టిన ఊరిలో దేవుని పేరుతో అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. మాజీ జెడ్పీటిసి సభ్యులు దొండపాటి రమేష్, మాజీ సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ సవళ్ళ నాగేశ్వరరావు ,ఉప సర్పంచ్ తమ్మిశెట్టి విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్, చల్ల నరసింహారావు, బుర్రి కొండయ్య, మాజీ ఉపసర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య, సామాజిక సేవకర్త దునుకు వేలాద్రి గ్రామస్తులు పాల్గొన్నారు

## కరాటే విద్యార్థులకు

## ఐకాన్ గ్లోబల్ అవార్డులు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**

హైదరాబాద్‌లోని కేతెదాన్ సొసైటీ కాంప్లెక్స్‌లో ఆదివారం నిర్వహించిన ఐకాన్ గ్లోబల్ ఎక్సలెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో మణుగూరుకు చెందిన కరాటే మాస్టర్లకు, విద్యార్థులకు పలు పురస్కారాలు అందుకున్నారు. సీనియర్ లేడీ కరాటే మాస్టర్ కాశిమల్ల పద్మశ్రీ ఐకాన్ గ్లోబల్ మాస్టర్ నంది అవార్డును అందుకున్నారు. అలాగే విద్యార్థులు గుగులోత్ రిషిక, జక్కం యామిని ఐకాన్ గ్లోబల్ స్టార్ కిడ్ అవార్డుల ను కైవసం చేసుకున్నారు. ఈ అవార్డులు సాధించిన వారిని పలువురు మాస్టర్లు, తల్లిదండ్రులు అభినందించారని మాస్టర్ పద్మశ్రీ తెలిపారు.






## హరీశ్‌రావును కలిసిన ఎర్రుపాలెం బీఆర్ఎస్ నేతలు.



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 20: ప్రభాతవార్త**

. సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తన్నీరు హరీశ్‌రావును ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును శాలువాతో సత్కరించి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులు కలిసి ఉన్న ఫొటో ఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు. అనంతరం ఎర్రుపాలెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి, కార్యకర్తల స్థితిగతులు, పార్టీ కార్యక్రమాలపై హరీశ్‌రావు నాయకులతో చర్చించారు. అలాగే మండలంలో 22ఏ భూములకు సంబంధించిన అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు. హరీశ్‌రావును కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు బొర్రా నరసింహారావు, వేమిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కూరపాటి నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేము సందేశ్

**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా కల్లూరు మండలం పెద్ద కోరుకొండ గ్రామానికి చెందిన వేము సందేశ్ ఎన్నికయ్యారు. ఈనెల 19వ తేదీన ఖమ్మం పట్టణంలో జరిగిన 27వ జిల్లా మహాసభల్లో ఎన్నికైనట్టు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. సందేశ్ ఎన్నిక పట్ల పార్టీ ప్రజాసంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సందేశ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు హక్కుల సాధన కోసం పోరాటాల నిర్వహిస్తానని ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియపరిచారు.



వార్త

సోమవారం 21, సెప్టెంబర్, 2026 9

# గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలి**

**యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఖాలీద్ అహ్మద్**



**ఖమ్మం సెప్టెంబర్ 20, ప్రభాత వార్త:** గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని,ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇన్చార్జి ఖాలీద్ అహ్మద్ పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ యువజన కాంగ్రెస్ ఇన్చార్జి ఖాలీద్ అహ్మద్ , జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగెండ్ల దీపక్ చౌదరి , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్చార్జి వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, రాబోయే కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు.యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంజనీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్, బెజ్జం బాలగంగాధర్, బానోత్ కోటేష్, ఆదర్శ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బెల్లంకొండ శరత్, బిచ్చల అన్వేష్, బాలరాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, సన్నీ యాదవ్, కిట్టు మరియు మండల అధ్యక్షులు ముత్తారావు, జనప్రియ కుమార్, నిమ్మల నాగేశ్వరరావు, దొడ్డ వేణు, యడవల్లి నాగరాజు, దుడిమెట్ల వెంకట్ , కూన వీరారెడ్డి, హృదయ్ కిరణ్, బెల్లం సాయితేజ, యడ్లపల్లి తరుణ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానంతో ఐక్యతకు బాటలు

**భేదభావాలు వీడి సేవా దృక్పథంతో ముందుకు సాగాలి**

**సాబీర్ పాషా**



**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** పండుగలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా సమాజ సేవకు వేదికలుగా నిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్చైర్మన్ ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలను మేయర్ మూడ్ గణేష్తో కలిసి ఆయన ప్రారంభించారు.50వ డివిజన్ ఎన్ఎంసీసీ ఆధ్వర్యంలో, 30వ డివిజన్ గొల్లగూడెం, 29వ డివిజన్ ప్రగతినగర్, 26వ డివిజన్ మధురబస్తీలలో జరిగిన కార్యక్రమాల్లో సాబీర్ పాషా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు భిన్న వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువస్తాయని పేర్కొన్నారు. సమాజంలో పేదలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు.వర్గ, వర్ణ, మత భేదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో పండుగలను నిర్వహించుకోవడం ద్వారా మతసామరస్యం మరింత బలపడుతుందని అన్నారు.కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దాసరి శ్రీనివాస్, దర్గయ్యతో పాటు నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల సమైక్య, పి. సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యెర్ర రాజు, కసరబోయిన రమేష్, ఏ. లక్ష్మీనారాయణ, పసుపులేటి భరత్, పొన్నం అజయ్, సాంబ, చోటు షరీఫ్, అంజాన్ రావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనాడికే "జలగండం"..!!

**"కాకర్ల, ఎర్రవాగు ప్రాజెక్ట్"కు వర్షాభావం దెబ్బ**

**925 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి కష్టాలు**

**103 ఎంసీఎఫ్టీ నీటి సామర్థ్యం.. ఆగస్టులో కేవలం 25.7 ఎంసీఎఫ్టీ నీరు**

**ఎమ్మెల్యే రాందాస్ ఆదేశాలతో గోదావరి జలాలతో నిండిన చెరువు**

**చెరువు చుట్టూ ధ్వంసమైన కాల్వలు, పూర్తిస్థాయిలో పంటలకు అందని సాగునీరు**

**ముందుస్తు చర్యల్లో ఇరిగేషన్ శాఖ విఫలం**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:** మండలంల పరిధిలోని కాకర్ల "ఎర్రవాగు మేజర్ ప్రాజెక్ట్"... ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీరు అందించాల్సిన జీవనాడి చెరువుకే "జలగండం" ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులతో ప్రాజెక్టులోకి ఆశించిన స్థాయిలో నీరు చేరకపోవడంతో 925 ఎకరాల ఆయకట్టు రైతులు సాగునీటి కోసం తొలకరి సీజన్లో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టుకు సుమారు 103 ఎంసీఎఫ్టీ నీటి నిల్వ సామర్థ్యం ఉంది. అయితే ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోయింది. ఆగస్టు నాటికి చెరువులో కేవలం 25.7 ఎంసీఎఫ్టీ నీరు మాత్రమే ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద సాగు చేసే రైతుల్లో మొదట్లోనే ఆందోళన మొదలైంది.



**ఎమ్మెల్యే రాందాస్ ఆదేశాలు..గోదావరి జలాలతో ఊరట..**

వర్షాభావ పరిస్థితుల్లో ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గిపోవడంతో ఆయకట్టు రైతులు వరి పంట సాగు చేసేందుకు అయోమయంలో పడ్డారు. అప్పటికే వరి సాగుకు తరుణం మించిపోతోంది. ఇక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన ఆయన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇంజనీర్లతో మాట్లాడారు. మండల సరిహద్దు ప్రాంతంలోని సీతారామ ప్రధాన కాల్వ ద్వారా రాజీవ్ లింక్ కెనాల్ కు గోదావరి జలాలను తరలిస్తున్నారు. ఆ ప్రాంతం నుంచి కాకర్ల ఎర్రవాగు మేజర్ ప్రాజెక్టును గోదావరి జలాలతో నింపేందుకు తాత్కాలిక చర్యలు తక్షణమే తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంజనీర్లను ఆదేశించారు. ఈ మేరకు గోదావరి జలాలను ఎర్ర చెరువుకు తరలించేందుకు ఇంజనీర్లు చర్యలు చేపట్టారు. జూలూరుపాడు ప్రాంతంలోని ఎర్రగుట్ట సమీపంలో సీతారామ ప్రధాన కాలువకు తాత్కాలికంగా బుంగను ఏర్పాటు చేసి వాగు ద్వారా సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్ర చెరువు ప్రాజెక్టులోకి గోదావరి జలాలను మళ్ళించారు. దీంతో కొంతమేర నీటి లభ్యత పెరిగటం, అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో రైతులకు ఊరట లభించినప్పటికీ, ప్రాజెక్టు పూర్తి ఆయకట్టుకు అవసరమైన స్థాయిలో నీరు అందడం లేదు.

**ఇరిగేషన్ శాఖ ముందస్తు చర్యలు ఏవీ..?**

వర్షాభావ పరిస్థితులు ముందుగానే కనిపించినప్పటికీ ఇరిగేషన్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాజెక్టు నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు, కాల్వల పరిస్థితిపై ముందుగానే సమగ్రంగా అంచనా వేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేసి ఉంటే రైతులకు ఇంతటి ఇబ్బంది వచ్చేది కాదని స్థానికులు అంటున్నారు. గత మూడేళ్లుగా చెరువు చుట్టూ ఉన్న నీటి మళ్లింపు కాలువలకు మరమ్మతులు చేసేందుకు కనీస చర్యలు కూడా చేపట్టలేదు. మళ్లింపు కాల్వలు పలుచోట్ల ధ్వంసమై దర్శనమిస్తున్నాయి. కాకర్ల ఎర్రవాగు మేజర్ ప్రాజెక్టుపై కొన్నేళ్లుగా ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణాలోపం కనిపిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.





**చెరువు చుట్టూ కాల్వలు ధ్వంసం.. నీరు పారేదెలా..?**

ఒకవైపు ప్రాజెక్టులో నీటి కొరత ఉండగా.. మరోవైపు చెరువు చుట్టూ ఉన్న నీటిపారుదల కాల్వలు పలుచోట్ల ధ్వంసమై ఉండటం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చినా ఆయకట్టు చివరి భూములకు సమర్ధంగా నీళ్లు చేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**925 ఎకరాల ఆయకట్టు పరిస్థితి ఏమిటి..?**

కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టు కింద సుమారు 925 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ భూములపై ఆధారపడి అనేక మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారు. సాగునీటి లభ్యతపై ఆధారపడే ఈ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో నీరు అందకపోతే పంటల సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గడం ఒక సమస్య అయితే.. ఉన్న నీటిని కూడా చివరి ఆయకట్టు వరకు సక్రమంగా తీసుకెళ్లేందుకు అవసరమైన కాల్వల పరిస్థితి సరిగా లేకపోవడం మరో సమస్యగా మారింది.

**జీవనాడిని కాపాడేది ఎవరు..?**

కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టు కేవలం ఒక చెరువు కాదు.. 925 ఎకరాల ఆయకట్టు రైతులకు జీవనాధారం. వర్షాభావం వచ్చిన ప్రతిసారీ ప్రత్యామ్నాయ నీటి వనరుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చెరువు పూడికతీత, కాల్వల మరమ్మతులు, నీటి పంపిణీ వ్యవస్థ పటిష్ఠీకరణతో పాటు వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులపై ఇరిగేషన్ శాఖ ముందస్తు కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. గోదావరి జలాలతో ప్రస్తుతం కొంత ఊరట లభించినా ప్రతి ఏడాది వర్షాల కోసం, అత్యవసర సమయంలో ఇతర జలాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకుండా కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారం చూపితేనే 925 ఎకరాల ఆయకట్టు రైతులకు నిజమైన భరోసా లభించనుంది.



# కన్నుల పండుగగా గోదావరి నదీహారతి

**భక్తుల శ్రీరామ నామస్మరణతో మార్మోగిన కరకట్ట**



**భద్రాచలం కల్చర ,ప్రభాతవార్త:** భద్రాచలంలోని గోదావరి కరకట్ట వద్ద ఆదివారం గోదావరి నదీహారతి వైభవంగా నిర్వహించారు.భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన చేశారు.భక్తులతో 108 సార్లు 'ఓం శ్రీరామాయ నమః' అంటూ శ్రీరామ నామస్మరణ చేయించారు.ముందుగాసీతారామచంద్రస్వామివారికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు హారతి సమర్పించారు.లోకకల్యాణం, ఉభయ తెలుగు రాష్ట్రాల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న నదీహారతికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని రామవజ్జల రవికుమార్ తెలిపారు.దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు నదీహారతిలో పాల్గొని పునీతులవుతున్నారని పేర్కొన్నారు.అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమంలో పలువురు పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలన కష్టమేనా..?

**అధికారుల నామమాత్రపు తనిఖీలు..**

**ఉనికిని చాటుకునేందుకు జరిమానలు**

**మున్సిపాలిటీలో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు**

**వివిధ ఫంక్షన్లలో యథేచ్ఛగా ప్లాస్టిక్ వాడకం**

**పర్యావరణ కాలుష్యానికి దోహదంగా ప్లాస్టిక్ వాడకం**



**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు**



**ఇల్లందు, ప్రభాతవార్త:** "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం" అమల్లో ఉందని ప్రభుత్వం చెబుతున్నా.. ఇల్లందు పట్టణంలో మాత్రం ప్లాస్టిక్ వినియోగం యథేచ్ఛగా కొనసాగుతోంది. కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, కూరగాయల మార్కెట్, టీ దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు.. ఇలా ఎక్కడ చూసినా నిషేధిత ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, ప్లేట్లు, స్ట్రాలు విచ్చలవిడిగా వినియోగంలో కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ నిర్మూలనపై అధికారులు చేస్తున్న చర్యలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు**

ప్రభుత్వ నిషేధం ఉన్నప్పటికీ పలువురు వ్యాపారులు 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నారు. పట్టణంలోని హోల్సేల్ దుకాణాల నుంచి చిన్నచిన్న వ్యాపారులకు ప్లాస్టిక్ సంచులు సరఫరా అవుతున్నప్పటికీ వాటిపై కఠిన చర్యలు కనిపించడం లేదు.

**అధికారుల నామమాత్రపు తనిఖీలు..**

మున్సిపల్ అధికారులు అప్పుడప్పుడు కొన్ని దుకాణాలపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నప్పటికీ, అవి నిరంతర ప్రక్రియగా మారడం లేదు. ఒకటి రెండు రోజులు తనిఖీలు చేసి మళ్లీ నెలల తరబడి పట్టించుకోకపోవడంతో వ్యాపారులు కూడా నిర్భయంగా ప్లాస్టిక్ విక్రయాలు కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఉనికిని చాటుకునేందుకే జరిమానాలు**

కొన్ని సందర్భాల్లో మాత్రమే కొద్దిమంది వ్యాపారులపై జరిమానాలు విధించి, మిగతా చోట్ల ప్లాస్టిక్ వినియోగాన్ని పట్టించుకోకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. జరిమానాలు వేయడం కంటే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వివిధ ఫంక్షన్లలో యథేచ్ఛగా ప్లాస్టిక్ వాడకం**

వివాహాలు, శుభకార్యాలు, గణేష్ మండపాలు, అన్నదాన కార్యక్రమాలు, రాజకీయ సభలు, సామాజిక వేడుకలు.. ఇలా ప్రతి కార్యక్రమంలో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, నీటి బాటిళ్లు పెద్దఎత్తున వినియోగిస్తున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ ప్లాస్టిక్ చెత్త రోడ్లపై, కాలువల్లో, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది.

**పర్యావరణ కాలుష్యానికి దోహదంగా ప్లాస్టిక్ వాడకం**

ప్లాస్టిక్ మట్టిలో త్వరగా కరగదు. కాలువలను మూసివేసి వర్షాకాలంలో నీటి నిల్వలకు కారణమవుతుంది. పశువులు ప్లాస్టిక్ తిని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ప్లాస్టిక్ను తగలబెట్టడం వల్ల విషవాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**మున్సిపాలిటీలో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు**

ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి చర్యల్లో మున్సిపల్ అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ప్రజల్లో అవగాహనే శాశ్వత పరిష్కారం**

ప్లాస్టిక్ నిర్మూలన కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులు ఉపయోగించడం, ఒక్కసారి వాడే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా దూరం పెట్టడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ రహిత ఇల్లందు నిర్మాణానికి సహకరించాలని పర్యావరణ ప్రేమికులు పిలుపునిస్తున్నారు.

# ఘనంగా మహా అన్నదానం

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**

అశ్వాపురం మండల కేంద్రంలోని వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ విఘ్నేశ్వర సప్తవింశతి (27వ) మహా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి, విఘ్నేశ్వరుని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో



జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆ ఏకదంతుని ప్రార్థించినట్లు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమానికి ఆర్థికంగా, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించిన దాతలు, వ్యాపారస్తులు, భక్తులు, శ్రేయోభిలాషులకు కమిటీ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం



సాయంత్రం గణేష్ శోభాయాత్రను డప్పు వాయిద్యాలు, కొమ్ము వాయిద్యాలు, నృత్యాలతో పురవీధుల్లో శోభాయాత్రను అత్యంత ఆహ్లాదకరంగా నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం గణనాథుని నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వరరావు, బచ్చు స్వరాజ్యరావు, లాల్‌సింగ్ రాథోడ్, లక్ష్మీనారాయణ, దోసపాటి చింటూ, రేపాక సత్యనారాయణ, ఉల్లి రాజేష్, కొండి సత్యం, చారుగండ్ల సురేష్, గురుకృష్ణ, భూక్య చందూలాల్, మచ్చ వెంకటేశ్వర్లు, నక్కనబోయిన పాపారావు, ఒరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే పాయం

**మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మణుగూరు మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం రూ.6,80,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర



అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొందిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్, ముఖ్య నాయకులు పాతూరి వెంకన్న, అబ్దుల్లా, అప్పారావు, తిరుమలేష్, చింతల కృష్ణ, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గోతులు పూడ్చిన సీపీఎం నాయకులు

**అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 20:**

మల్లెలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోనివెయిండికుంట-రామచంద్రాపురం ఆర్అండ్‌బీ రహదారిపై ఏర్పడిన గోతులను సీపీఎం నాయకులు స్వచ్ఛందంగా పూడ్చి శ్రమదానం చేశారు. రహదారిపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సీపీఎం నాయకులు సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. ముఖ్యంగా రహదారిలోని మూల మలుపుల వద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని, రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోందని నాయకులు తెలిపారు. గోతుల కారణంగా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సీపీఎం పార్టీకి చెందిన మల్లెలమడుగు, రామచంద్రాపురం,



మొండికుంట గ్రామాల నాయకులు స్వచ్ఛందంగా శ్రమదానం చేపట్టారు. కంకర, సిమెంట్, ఇసుకను కలిపి గోతులను పూడ్చి రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చేందుకు కృషి చేశారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా గోతులను పూడ్చే చర్యలు చేపట్టారు. ఈ శ్రమదాన కార్యక్రమానికి స్వర్గం బాల నరసయ్య, సీపీఎం మల్లెలమడుగు గ్రామ శాఖ కార్యదర్శి దండి రాములు, గొడుగు వెంకన్న, స్వర్గం వీర రాఘవులు, బొడ్డు రాములు, బొమ్మరాతి రామయ్య, రామచంద్రాపురం నాయకులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు బద్దం సమ్మిరెడ్డి, పగడాల అశోక్‌రెడ్డి, తూము వెంకన్న, మొండికుంట నాయకుడు పినికేసి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఉన్న గోతులను శాశ్వతంగా పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రహదారిపై గోతులను పూడ్చి శ్రమదానం చేయడాన్ని స్థానిక ప్రజలు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## కామేపల్లి స్మశాన వాటికను శుభ్రపరచిన సర్పంచ్

**కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎస్సీల స్మశాన వాటికను సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం శుభ్రపరిచారు. స్మశాన వాటికలో ముళ్ళపదలు, పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి అసౌకర్యంగా ఉండటంతో ఎస్సీలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయం ను సర్పంచ్ బుల్లి హరి నాయక్ దృష్టికి మాజీ సొసైటీ డైరెక్టర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు అంతోటి అచ్చయ్య తీసుకువెళ్లగా స్పందించి జెసిబి ని వినియోగించి ముళ్లపదలను, పిచ్చి మొక్కలను, చెత్త చెదార ము, వర్షపు నీటి నిల్వలను తొలగించి శుభ్రపరచారు. దీంతో ఎస్సీ కాలనీవాసులు స్మశాన



వాటికను శుభ్రపరచినందుకు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతోటి అచ్చయ్య, ఏనూ టి శ్రీను, ముప్పాళ రాము, కాలంగి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.




## తురక కాశ ముస్లింలకు జనరేటర్ స్కీమ్ అమలు చేయాలి



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**

తురక కాశ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సయ్యద్, బాద్ షా ఆదేశాల మేరకు, పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో తురక కాశ సంక్షేమ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వాపురం మండల అధ్యక్షులు షేక్ ఖలీల్ మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీలలో తురక కాశలు ఒక ప్రత్యేక వృత్తి సమాజంగా ఉన్నారని, తురక కాశ కార్మికుల జీవనోపాధికి ఉపయోగపడే రాళ్ల కట్ చేసే మిషన్ జనరేటర్ స్కీమ్ను ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకం సాధారణంగా అన్ని ముస్లిం మైనారిటీలకు కాకుండా, తురక కాశ ముస్లింలకు మాత్రమే వర్తించే విధంగా అమలు చేయాలని ఆయన కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల్లో తురక కాశ ముస్లింలు ఉండరని, ఏ మండలాల్లో తురక కాశ ముస్లింలు ఉన్నారో ఆయా ప్రాంతాల్లోని అర్హులైన తురక కాశ కార్మికులకు మాత్రమే ప్రభుత్వం ఈ పథకాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మంజూరైన జనరేటర్లు, రాళ్ల కట్ చేసే మిషన్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అర్హులైన తురక కాశ ముస్లిం కార్మికులకు అందించాలని జిల్లా కలెక్టర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ మదార్ వలితో పాటు తురక కాశ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహమ్మద్ సేట్ మృతికి ఎమ్మెల్యే పాయం సంతాపం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబరు 20:**

ప్రముఖ వ్యాపారవేత్త మహమ్మద్ సేట్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహమ్మద్ సేట్ మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు కురం రవి, జిల్లా ముఖ్య నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, శివ సైదులు, జీవి, రాష్ట్ర నాయకుడు సామా శ్రీనివాసరెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరువు బారిన తెలంగాణను ఆదుకోవాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న అనావృష్టి, కరువు పరిస్థితులను ప్రభుత్వం వెంటనే గుర్తించి రైతులు, రైతు కూలీలను ఆదుకునేందుకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ ఉక్లా డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు మండల పరిధిలోని ఉమ్మడి ముకుందాపురం పంచాయతీ పరిధిలో రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉక్లా మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో కరువు పరిస్థితులు తీవ్రతరం అవుతున్నాయని అన్నారు. జూన్ నుంచి ఇప్పటివరకు సాధారణ వర్షపాతం కంటే 22.5 శాతం తక్కువగా వర్షాలు కురిశాయని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బావులు, బోర్లలో నీరు అడుగంటుతోందన్నారు. రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం కోటి 32 లక్షల 38 వేల 446 ఎకరాలు కాగా, ఈ ఏడాది కోటి 22 లక్షల 70 వేల 155 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే వరి సాగు సుమారు 12 లక్షల ఎకరాలు తగ్గిందన్నారు. పత్తి, ఇతర మెట్ట పంటలు సైతం వర్షాభావ పరిస్థితులతో దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్‌లోనూ ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో భూమిలో తేమ తగ్గి పంటల ఎదుగుదల నిలిచిపోతోందన్నారు. పంటలు ఎండిపోతుండటంతో పెట్టుబడుల కోసం అప్పులు చేసిన చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఉక్లా పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, అసెంబ్లీ సమావేశాల్లో కరువు సమస్యపై చర్చించి రైతులకు సహాయక చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే దశ నుంచి



పంటను మార్కెట్‌లో విక్రయించే వరకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు తీవ్రతను గుర్తించి తెలంగాణను కరువు ప్రభావిత రాష్ట్రంగా ప్రకటించి, రైతులు, రైతు కూలీలను ఆదుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, పార్టీ జిల్లా నాయకులు భూక్యా శివ, వంగూరి వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు సాంబ, చుంచు నాగమణి, కౌసల్య, వెంకటరమణ, నాగేశ్వరరావు, ఆర్.ఎం. కాంతమ్మ, పుల్లయ్య, శ్రీరాములు, కోటేష్, రవి, శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పోరాటం

**డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో...**
**కొత్తగూడెంలో టీఎస్‌యూటీఎఫ్ 7వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపు**
**మహాసభల కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ అన్నారు. డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ 7వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఆదివారం చుంచుపల్లి మండలం విద్యానగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు బి.మురళీమోహన్ అధ్యక్షతన మహాసభల ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపలేదని వారు విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు ఉపాధ్యాయులు, ప్రజలు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**పోరాటాల గడ్డ కొత్తగూడెంలో..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోరాటాల గడ్డపై నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను గత మహాసభలకు దీటుగా విజయవంతం చేయాలని నాయకులు కోరారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు.

**ఆహ్వాన సంఘం ఏర్పాటు**

7వ రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం విస్తృత స్థాయిలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అధ్యక్షుడిగా కోనేరు పూర్ణచంద్రరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బి.రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బి.మురళీమోహన్‌ను నియమించారు.

చీఫ్ ప్యాట్రన్‌గా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి తదితరులను నియమించారు. వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, టీజీ ఈజేఏసీ నాయకులు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, మండల బాధ్యులు ఆహ్వాన సంఘంలో భాగస్వాములయ్యారు. సహాధ్యక్షులు, గౌరవ సలహాదారులు, సబ్‌కమిటీల కన్వీనర్లు, కార్యదర్శులను కూడా నియమించారు. మహాసభల నిర్వహణకు అన్ని వర్గాల సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్, ఉపాధ్యక్షులు దుర్గాభవాని, ఎం.రాజశేఖర్‌రెడ్డి, టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, మండల బాధ్యులు తదితరులు

## అన్నదానం మహాదానం.

ఖమ్మం వ్యవసాయం సెప్టెంబర్ 20: (ప్రభాతవార్త)

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులోని టీఎన్జీవోస్ కాలనీ నందు శ్రీ భ్రమరాంబిక సమేత, అమరలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ విఘ్నేశ్వర, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవార్ల ఆలయ సముదాయం నందు ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలూరు శ్రీనివాసరావు సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి



దయాకర్ రెడ్డి మరియు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి చైర్మన్ బైరు హరినాథ్ బాబు మరియు 22 వ వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోలా రాంబాబు మరియు సభ్యులు మరియు టీఎన్జీవోస్ ఈ బ్లాక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాయల మురళీ కృష్ణ ప్రసాద్ , మరియు సభ్యులు మరియు అశేష భక్తుల పాల్గొని పూజలు నిర్వహించి ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జయప్రదం చేసినారు.




## మహాసభల విజయవంతాన్ని కోరుతూ విస్తృత ప్రచారం.




టేకులపల్లి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభల విజయవంతం కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగలి తండాలో బంజారా డాన్స్ తో విస్తృత ప్రచారం నిర్వహించారు అదేవిధంగా లక్ష్మి పురం బోడు కొత్తగూడెం గ్రామాలలో పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కల్తి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి భూక్యా హర్జ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 28వ తారీఖున ఖమ్మంలో జరుగు రైతు కూలీల భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య ఆశిష్ మిట్టల్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్. భూక్య నర్సింగు అనంతోజు చంద్ర చారి కల్తి స్వామి మాజీ ఎంపీటీసీ పూణెం బొర్రయ్య తాటి రామయ్య. పోలే బోయిన వసంత పూనం లక్ష్మయ్య ఎట్టి సురేష్ ధరావతు బిక్ష్యా గుగులోతు రాంజీ ధారావత్ పాండ్యా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి మండపంలో కోనేరు పూజలు.



..కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 సెప్టెంబర్: స్థానిక శ్రీనగర్ ఐదవ వీధి లో శ్రీ లక్ష్మీ గణపతి మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ రావి రాంబాబు, సర్పంచ్ బానోతు రాణి, ప్రముఖ వ్యాపారస్తులు సంకా శ్రీనివాసరావు, భోగ నారాయణ, గౌరు. వెంకటేశ్వర్లు పాల్గొని అనంతరం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక వార్డు సభ్యులు లగడపాటి. రమేష్ చంద్, వట్టికొండ. సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు...

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 20: (ప్రభాతవార్త)

నేడు (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని పదవులు అలంకరించాలి



**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు 80వ పుట్టినరోజు వేడుకలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అశ్వారావుపేటలోని సుంకవల్లి నివాసంలో ఆయనను కలుసుకున్న జారె పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా జీవించాలని మరిన్ని ఉత్తమమైన పదవులు అలంకరించాలని ఎమ్మెల్యే జారె ఆకాంక్షించారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించిన దళిత విద్యార్థి కోయ మణిదీప్‌ను వినాయకపురం ప్రార్థనా మందిరంలో బిఆరఎస్ నాయకులు శాలువాతో సన్మానం చేసి స్వీటు తినిపించారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ దేవుని దయ వల్ల, తల్లిదండ్రుల కష్టం వల్ల నేడు ఈ విద్యార్థి ఈ ఉన్నత స్థాయికి చేరాడని, ఇది మన గ్రామానికి , మన మండలానికి గర్వకారణమని, ఇలాంటి విద్యార్థులు మరెందరో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూక్యా ఉదయజ్యోతి, కాసాని చంద్రమోహన్, శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, జక్కుల రాంబాబు, మోటూరి మోహన్, గోవిందం, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక..

**తల్లాడ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తల్లాడ మండల కమిటీని శనివారం ఎన్నుకొన్నారు. ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ఎస్ రెడ్డి, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. తల్లాడ మండలం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బోడ శ్రీను, కోడూరు వీరకృష్ణ, కార్యదర్శిగా దిరిశాల వీరభద్రం, కోశాధికారిగా తేల్లాపుట్ట వెంకటనారాయణ, సహాయ కార్యదర్శిగా షేక్. మేహారాజ్ లను ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా రావుల గోపి గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిలుగా నారపోగు ప్రసాద్, చిత్తలూరి రమేష్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల నూతన కమిటీ తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోదుగు రవికుమార్, ఎక్కిరాల బాబు, ఆంజనేయులు, తేలపుట్ట వెంకటేశ్వర్లు, లాలయ్య, ప్రసన్నకుమార్, రేగళ్ల శ్రీనివాసరావు, భూక్య ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కాలనీలో గణేష్ ఉత్సవాలు



**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బంజారా కాలనీలో వేంచేసి ఉన్న గణనాథుని ఉత్సవాల సందర్భంగా విజయ్ మారుతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యాగాన్ని దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు మట్టి వినాయకుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విజయ్ మారుతి శర్మ పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన యాగంలో సర్పంచ్ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు దంపతులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు వసంతమాల దంపతులు, మురారి నాగరాజు, కాలనీ ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు పూర్తి చేయాలి: జారె



**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. వినాయకచవితి నవరాత్రులను పురస్కరించుకుని దమ్మపేట మండలం గండుగులపల్లి, దురదపాడు, రెడ్యాలపాడు, మొద్దులగూడెం, నాయుడుపేట, సీతారాంపురం, నాచారం, ముష్టిబండ గ్రామాల్లో నిర్వహిస్తున్న వినాయకచవితి వేడుకల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దురదపాడు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి పైడి



**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసినవినాయక చవితి ఉత్సవాల్లో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ఆదివారం పాల్గొని వినాయకుడి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు పైడిని చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆ దేవదేవుడైన వినాయకుని దయతో మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగప్రసాద్ దురదపాడు గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రూ.2.06 లక్షలకు గణేష్ లడ్డూ వేలం



**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో గణేష్ లడ్డూను గ్రామానికి చెందిన బచ్చు సత్యనారాయణ రూ.2,06,000లకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ వేలంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు గణేష్ నామస్మరణలతో సందడి చేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను స్థానికులు అభినందించారు.

## గిరిజన ఉద్యోగ సమస్యలపై మంత్రి లక్ష్మణ్‌కు వినతి

**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని వారిచాంబర్‌లో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఏజెన్సీ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జారే ఆదినారాయణ తమ నియోజకవర్గానికి సంబంధించిన పలు గిరిజన విద్యా, ఉద్యోగ, సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75 శాతం జీవోను పునరుద్ధరించి సమర్థవంతంగా అమలు చేయాలని, రాబోయే నూతన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## దళారులను నమ్మి మోసపోయిన రైతు

**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

దమ్మపేట గ్రామానికి చెందిన ఒక రైతు దళారులను నమ్మి మోసపోయిన సంఘటన చోటుచేసుకుంది. దమ్మపేట ఎస్ ఐ బి రాజేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట గ్రామానికి చెందిన రైతు తన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు చేయిస్తానని చెప్పడంతో విడతల వారీగా రూ.5,20 వేల రూపాయలను కొత్తపల్లి సురేష్, బొంతల శంకర్ లకు చెల్లించానని, రోజులు గడుస్తున్నా పాసు పుస్తకాలు మంజూరు కాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించి పోలీస్ స్టేషన్ లో కొత్తపల్లి సురేష్, బొంతల శంకర్ ల పై రైతు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసఐ తెలిపారు.

# సాగుకు నీరందేలా సీతారామ కాలువ నిర్మాణం చేయాలి

## సింగరేణికి నీరు ఇవ్వటానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి



కారేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

సింగరేణి మండలంలోని సాగు భూములకు నీళ్లు అందేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు రేలకాయలపల్లి రెవిన్యూ పరిధిలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం పనులను రైతు సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఖమ్మం జిల్లాలోని కారేపల్లి, కామేపల్లి మండలాల్లో సాగు భూములకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాగునీటి సౌకర్యం కల్పించలేదని అన్నారు. కాకతీయుల కాలం లో నిర్మించిన చెరువులు, నైజాం కాలంలో నిర్మించిన కుంటల ఆధారం, వర్షా ఆధారంగా రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. రైతులకు గోదావరి జలాలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని 2016 ఫిబ్రవరి నెలలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి టేకులపల్లి మండలం రోల్లపాడు నుంచి కారేపల్లి, కామేపల్లి మండలాలకు సాగునీరు ఇచ్చే డిజైన్ చేశారన్నారు. తర్వాత కాలంలో ఆ డిజైన్ మార్చేసి రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో అండర్ టెనెల్ నిర్మాణం చేసి క్రింది భాగానికి నీరు తరలించి కామేపల్లి, గార్ల , డోర్నకల్ మీద గా పాలేరు రిజర్వాయర్ కు తరలిస్తున్నారన్నారు. దీనివల్ల కాలువలు నిర్మాణం సింగరేణి మండలంలో రేలకాయలపల్లి ,చీమలపాడు బాజుమల్లాయిగూడెం, పాటిమీదగంపు నుంచి వెళ్లిన సాగునీరు మాత్రం సింగరేణి మండలానికి అంది అవకాశం లేదనన్నారు .సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ లో కారేపల్లి మండలం సాగు భూములకు సాగునీరు అందించేందుకు కాలువల నిర్మాణం కోసం డిజైన్ చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి విషయంలో శతాబ్ద కాలంగా నష్టపోయిన రైతులకు మరోసారి మొండి చేయి చూపించటం సరికాదన్నారు. కారేపల్లి మండలానికి సాగునీరు అందించకుండా అన్యాయం చేస్తే రైతుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కారేపల్లి మండలంలో సాగు భూములకు గోదావరి జలాలు అందించాల్సిన బాధ్యత జిల్లా మంత్రులు ముగ్గురు పైన ఉందని ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకొని సింగరేణికి నీరు అందించాలని కోరారు. సాగునీటి కోసం రైతులను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ లు భూక్యా రమణ, బానోతు సక్రామ్, రైతులు, రైతు నాయకులు పిప్పల కృష్ణ, తార చాంద్, అజ్మీర శోభన్, బుడిగె వెంకటేశ్వర్లు, నరసింహారావు, రాజయ్య, ఎర్రిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో ఏసీపీ సారంగపాణి ప్రత్యేక పూజలు



వైరా టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాత వార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను వైరా ఏసీపీ సాదుల సారంగపాణి మరియు పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో చిన్నారులు ఏర్పాటు చేసిన బాల గణేష్ ఉత్సవ కమిటీ విగ్రహం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏసీపీ సారంగపాణికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, చిన్నారులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ సారంగపాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎస్సై పుష్పాల రామారావుతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏసీపీ ప్రారంభించారు. లిల సుందరయ్యనగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఏసీపీ సారంగపాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ.. చిన్నారులు ప్రత్యేకంగా గణనాధుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, భావితరాలకు సాంస్కృతికి సంప్రదాయాలను చాటి చెప్పే విధంగా చిన్నారులు విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని కలిగించేలా నిర్వహించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్, ముదిగొండ మహేష్ ,కొక్కిరేణి లింగయ్య, బాల ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమళ్ళ కోటేశ్వరరావు, దారా కృష్ణారావు, అశ్విత్ల నిఖిల్ ,కట్ల సంజు పార్థు , హర్ష, సాయి, పునీత్, లీలా సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలూరి రాము ,ఆవుల రవి, సుధాకర్ రెడ్డి, కొత్త రామయ్య కుమారుడు కొత్త వెంకటేశ్వరరావు, నర్సిరెడ్డి, బాబురావు ,సాంబశివరావు, శివ రమేష్ పాశం రవి పొన్నం ప్రసాద్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల ఎన్నిక



కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పగిడిపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా కోటా రాంబాబు మాదిగ, ఎంఎస్పీ మండల నూతన అధ్యక్షుడిగా పాటిబండ్ల ప్రసాద్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల ఇన్‌ఛార్జి పగిడిపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. మాదిగ జాతి బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. అక్టోబర్ 7న అమరావతిలో నిర్వహించనున్న జాతీయ సదస్సును జయప్రదం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు భాగస్వాములై శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పమ్మ చిత్రపటానికి మల్లిబాబు నివాళులు

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



ఽ పండితాపురం గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కానుగుల అప్పమ్మ దశదిన కార్యక్రమం ఆదివారం జరిగింది. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు లు అప్పమ్మ చిత్రపటానికిపూల మాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని,పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు, శీలం పుల్లయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ, ఉప్పుగండ్ల వీరభద్రరావు, అయితన బోయిన విఠల్ రావు, అయితన బోయిన సత్యం, పోతన బోయిన వెంకటేశ్వర్లు, దూగుంట్ల వీరన్న, కానుగుల కృష్ణ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## తాటిపూడిలో వినాయకుడికి ప్రత్యేక పూజలు



వైరా టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాత వార్త)

తాటిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఏసీపీ సాధువుల సారంగపాణి, ఎస్సై పుష్పాల రామారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఏసీపీ సారంగపాణి, ఎస్సై పుష్పాల రామారావుకు సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి కార్యక్రమానికి ఆహ్వానించారు. అనంతరం వినాయకుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి, ఎస్సై పుష్పాల రామారావులను సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులతో పాటు గ్రామ ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తాత నిర్మల వెంకటేశ్వర దంపతులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పలువురు యువకులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు



వైరా సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వైరా మున్సిపాల్టీ లోని పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆదివారం వైరా మున్సిపాల్టీ పలు వినాయక మండపాల నిర్వాహకుల కోరిక మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, ఈ సందర్భంగా డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ. వినాయకుల నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారని అందుకు కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మండలం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నా యి.ఆదివారం ఎంపీ సెంటర్,గురు మందిరం, గోపాలపురం, సాయిబాబా మందిరం తదితర ప్రాంతాలలోని మండపాలలో అనేక జంటలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తమండలి సభ్యులచే భజన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మట్టా

**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం కల్లూరు మండలంలో పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దబాయి నరసయ్య రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు చిత్రపటానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద బోయిన వెంకట చలపతిరావు రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొట్రు అర్జున్ రావు, టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్, 10వ వార్డు కౌన్సిలర్ పెద్ద బోయిన నరసింహారావు, 11వ వార్డు కౌన్సిలర్ కిష్టంశెట్టి శెట్టి లక్ష్మీ ఏడుకొండలు, జక్క కృష్ణయ్య, బందెల రాధాకృష్ణమూర్తి, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, రాజమండ్రి శ్రీనివాసరావు, కృష్ణయ్య, రమేష్ తండు రాములు, ప్రభాకర్ చౌదరి, బొప్పన త్రినాథ్, కల్లూరు వేణుగోపాల స్వామి చైర్మన్ ధారా రంగ, దామాల రాజు, పాప బత్తిని నగేష్, రంగుల లక్ష్మణరావు, అబ్బూరి శ్రీధర్ రావు, బైర్ల కాంతారావు, కుంచాల గురవయ్య, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు నరసింహారావు ఇంటికి వెళ్లి



అక్కడ చిత్రపటానికి పూలమా ల వేసి వేసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ఆ గ్రామంలో కార్యకర్తల ను, నాయకులను అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కల్లూరు మండల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# వినాయక మండపాల్లో డాక్టర్ మట్టా ప్రత్యేక పూజలు

**. సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవా ర్త**

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. అలాగే సత్తుపల్లి పట్టణంలోని వరసిద్ధి అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగేపట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్, తుమ్మల యుగంధర్లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసినఅన్నదానకార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం తుమ్మల యుగేందర్ ను డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు నిదానంగా సన్మానించారుఈ



కార్యక్రమాల్లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, విరువాడ అపర్ణనాగభూషణం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహమ్మద్ కమల్ పాషా, మోర్శెట్టి సాంబశివరావు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంచినీటి బోరుకు మరమ్మతులు

**కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1 లో మంచినీటి బోరుకు ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది మరమ్మతులు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో మంచినీటి బోరును స్థానికులు వినియోగిస్తారు. అయితే ఆ బోరు రిపేరుకు గురి కావడంతో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ కు గత పది నెలలుగా వేతనాలను సంబంధిత అధికారులు చెల్లించకపోవడంతో బోరు రిపేరు పనులు నిర్వహించేందుకు ముందుకు రాలేదు. అనేక సార్లు వేతనాలు చెల్లించి ఆదుకోవాలని, 10 నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో నానా అవస్థలు పడుతున్నానని బోర్ మెకానిక్ లక్ష్మీనారాయణ వాపోయారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ధరావత్ నాగమణి, ఉప సర్పంచ్ దేవేండ్ల శైలజ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు సూచనల మేరకు పంచాయతీ సిబ్బంది రాయల ఎల్లయ్య, కొత్తపల్లి కోటయ్య లు బోర్ కు రిపేరు పనులు నిర్వహించారు. మంచినీటి బోరును వినియోగంలోకి



తీనుకురావడంతో స్థానికుల ఇబ్బందులు తొల గిపోయాయి. పంచాయతీ సిబ్బంది చొరవ, కృషి, పట్టుదలను గ్రామస్తులు ప్రశంసించారు. బోరు మెకానిక్ కు చెల్లించాల్సిన వేతనాలను సత్వరమే సంబంధిత అధికారులు చెల్లించి ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# సర్పంచ్ ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి కట్టా



**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**

మండల పరిధి ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు కు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం హాస్పటల్ నుండి తిరిగి ఎర్రబోయినపల్లి గ్రామానికి చేరుకున్న శ్రీనివాసరావును విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,శ్రీనివాసరావు నివాస గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తగు జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే మండల పరిధి ముచ్చవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సరాబు వెంకటేశ్వరరావు నివాస గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కట్టా వెంట నాయకులు పుసులూరి శ్రీనివాసరావు, మాజీ ప్రజాప్రతినిధి గంగవరపు వెంకటేశ్వరరావు (శ్రీనివాసరావు) , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఖాదర్ సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే.



**... సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్రనాయకులు సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా సతీమణి ఉష ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయా నంద్ ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని జయం తి మల్టీస్పెషల్టి ప్రైవేట్ హాస్పిటల్ లో గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఖాదర్ బాబా సతీమణి ఉషాను ని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన దయానంద్



**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**

కల్లూరు మండలం విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం ఖాన్ ఖాన్ పేట గ్రామంలో రాజ్యబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మారేశ్ ను సత్కరించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్లకు తరలిన బాధితులు



**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**

కల్లూరు లోని గత కొద్ది రోజుల క్రితం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరం కల్లూరు, పెనుబల్లి వారి ఆధ్వర్యంలోశ్రీ కిరణ్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కాకినాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆపరేషన్ల అవసరమగు లబ్ధిదారులను కాకినాడ ఆదివారం ఉదయం తరలించారు. ఉచితంగా పేదలకు సేవలను అందిస్తున్న సంస్థలను కల్లూరు, పెనుబల్లి మండల ప్రజలు వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుల్లయ్య బంజరలో రైతు దినోత్సవం



**కల్లూరు సెప్టెంబర్ 20, ప్రభాతవా ర్త**

బలరామ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం, పుల్లయ్య బంజర గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం "రైతు దినోత్సవం" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బండి కృష్ణారెడ్డి హాజరయ్యారు. వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు పొన్నగంటి వాణిపతి రావు , కల్లూరు మండల అధ్యక్షులు వంగల శ్రీనివాసరావు పాల్గొని రైతులతో కలిసి బలరామ జయంతి వేడుకలను, రైతు దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయకట్టు చివరలో ఉన్నాం, మా మీద దయచూపండి

## .రైతుల కోరిక మేరకు సీఈ ఆదేశాలతో కాలువను సందర్శన ఈఈ మధు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

మంగాపురం19 మేజర్ కాలువకు మరో మూడు రోజులు నిరంతరం నీటిని సరఫరా చేయాలని మేజర్ చివర ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. మంగాపురం మేజర్ కాలువ కు నీటి సరఫరా తగ్గటంతో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఆదివారం నీటి పారుదల శాఖ సీఈ వాసంతి కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన సీఈ మధిర సబ్ డివిజన్ నీటిపారుదల శాఖ ఈఈ మధును క్షేత్ర స్థాయికి వెళ్లి కాలువ నీటి ప్రవాహాంను పరిశీలించాలని ఆదేశించారు. ఈ మేరకు కాలువను సందర్శించారు. రైతుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగాపురం మేజర్ కాలువ కు నిరంతరం మరో మూడు రోజులు నీటిని సరఫరా చేస్తే కొంత మేరకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు కాలువను బంద్ చేయకుండా 500 క్యూసెకుల నీటిని విడుదల చేయాలని కోరారు. అదే విధంగా కాలువ పై బ్రిడ్జి శిధిలావస్థలో ఉందని శాశ్వత వంతెన ను నిర్మించాలని రాధాకృష్ణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్ డివిజన్ డీఈ రాంబాబు, ఏఈ లు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**ఖమ్మం రూరల్, ప్రభాత వార్త**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు టీఎన్‌జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత అమరలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయ సముదాయంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి



స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో అన్నప్రసాదం అందించడంతో కాలనీలో సందడి నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివార్ల ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, 22వ వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే టీఎన్‌జీవోస్ ఈబ్లాక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాయల మురళీకృష్ణ ప్రసాద్, సంఘం సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

## వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నప్రసాదం..

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్:**



పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకురావడమే కాకుండా సేవాభావాన్ని పెంపొందిస్తాయని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని తుంబూరి దయాకర్‌రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న దయాకర్‌రెడ్డి భక్తులతో కలిసి పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ."అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న".. అనే భావన మన సంస్కృతిలో ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వ్యక్తికి ఒక పూట అన్నం పెట్టడం ద్వారా అతని ఆకలి తీర్చడంతో పాటు ఆత్మీయతను పంచినట్లవుతుందన్నారు. పండుగలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సమాజ సేవకు వేదికలుగా మలచడం అభినందనీయమన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా యువత, ఉత్సవ కమిటీలు చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. మండపాల వద్ద అన్నదానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు సహా భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దయాకర్‌రెడ్డి స్వయంగా అన్నప్రసాదం వడ్డించడంతో నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవాల్లో భక్తి భావంతో పాటు సేవా దృక్పథం కనిపించడం పట్ల పలువురు అభినందించారు...భక్తి.. సేవాభావం కలగలిసేలా..వినాయక ఉత్సవాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ప్రసాదం, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నదానం నిర్వహించడం ద్వారా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమాల్లో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావడం విశేషం. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు మండపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో తుంబూరి దయాకర్‌రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




## వినాయకుడు ఆశీస్సులు అందరకి కలగాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

వినాయకుడి ఆశీస్సులు అందరకి కలగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఆదివారం చెన్నారం గ్రామంలో వినాయక ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేలా నడుచుకోవాలన్నారు. మతసామరాస్యత కు ప్రతీకగా పండుగలు ఉండాలని సూచించారు. సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా. పండాలని ఆకాంక్షించారు. పూజలు ఫలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్, మంకెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కొరట్లగూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు మార్తి కోటి దంపతులు గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేగాక, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు భక్తులు ఘనంగా నిర్వహించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

లయన్స్ కంటి హాస్పిటల్ వైరా వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ నేలకొండపల్లి వారి సహకారంతో బుద్దారం గ్రామం నందు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును బుద్దారం గ్రామ సర్పంచ్ మేళ్లచెరువు సత్యం ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి కంటి ఆపరేషన్ లకు ఎంపిక చేశారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన బుద్ధారం గ్రామానికి చెందిన మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు ను, లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణను, హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చా తిరుపతయ్య, కోశాధికారి దండా రవీంద్రబాబు, ప్రతినిధులు నంచర్ల దేవిప్రసాద్, గెల్లా జగన్ మోహనరావు, ఏటుకూరి వెంకటరామారావు, తెల్లగొర్ల లింగస్వామి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, పొన్నగాని శ్రీనివాసరావు, దేవరశెట్టి లక్షణరావు, కొత్త వేణుబాబు, జీవీ రమణగుప్తా, గంజికుంట్ల వెంకన్న, కే.వెంకటచారీ, గ్రామ పెద్దలు అరేకట్ల గురవయ్యా, ఆరెకట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రలో అపశృతి

**తిరుమలగిరి (సాగర్)సెప్టెంబర్ 20(ప్రభాతవార్త):**

గణేష్ శోభాయాత్రలో విషాద ఘటన సంతరించుకుంది మండల కేంద్రానికి చెందిన సింగారపు బాలయ్య (రాము) శోభాయాత్ర లో పాల్గొని డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయి అపస్మరక స్థితిలో ఉన్న రాముని స్థానికులు సి పి ర్ చేసిన చలనం లేకపోవడం తో హుటా హుటిన కుటుంబ సభ్యులు, స్నేహితులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికేగుండెపోటుతో మృతీ చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# సివిల్‌లో 'సెలెక్టివ్' వేటు..!

**పార్టీ చేసినవారు సేఫ్..**

**డ్యూటీలో ఉన్న ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు**

**అనధికారిక పదోన్నతుల నుంచి అసాంఘిక కార్యకలాపాల ఆరోపణల వరకు..**

**కొత్తగూడెం ఏరియాలో చర్చనీయాంశం**

**సివిల్‌లో ప్రక్షాళనకు ఏజీఎం రాజేందర్ కుమార్ శ్రీకారం?**




కొత్తగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ విభాగం తరచూ వివాదాలతో వార్తల్లోకి వస్తోంది. అధికారులకు అనుకూలంగా ఉన్న కొందరికి ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలతో పాటు, వారి అండతో నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నాయన్న విమర్శలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. తాజాగా విధి నిర్వహణ సమయంలో జరిగినట్లు చెబుతున్న ఓ 'మందు పార్టీ' వ్యవహారం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూర్చేలా మారింది.

వివరాల ప్రకారం.. ఇటీవల సివిల్ విభాగంలో చోటుచేసుకున్న ఓ అనధికారిక పదోన్నతి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి చుట్టూ గతంలోనూ పలు వివాదాలు ఉన్నాయని ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజాగా అదే వ్యక్తికి సంబంధించినవారిగా చెబుతున్న కొందరు విధి సమయంలోనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. అయితే అసలు పార్టీకి హాజరైన వారిపై కాకుండా.. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఉద్యోగి విజయరాజుపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఇప్పుడు సివిల్ విభాగంలో తీవ్ర చర్చకు దారితీసింది. విజయరాజును 20 రోజుల పాటు విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు సమాచారం. పార్టీ వ్యవహారంలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? విధుల్లో ఉన్న ఉద్యోగిపై మాత్రమే చర్యలు ఎందుకు? అనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

**బదిలీలే 'ప్లస్ పాయింట్'గా మారాయా?**

గతంలో వేకెన్సీ చార్టర్‌లో ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్లుగా విధులు నిర్వహించిన కొందరు ఉద్యోగులు మూకుమ్మడి బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఏరియా సివిల్ విభాగానికి చేరినట్లు తెలుస్తోంది. అప్పటి బదిలీలు ప్రస్తుతం కొందరికి అనుకూలంగా మారాయన్న చర్చ ఉద్యోగుల్లో ఉంది. విభాగంలో కీలకమైన పనుల్లో కొందరికి అధిక ప్రాధాన్యం లభిస్తోందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**తప్పు చేసినవారెవరు.. శిక్ష పడుతున్నదెవరికి?**

విధి నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలు వస్తే సంబంధిత వ్యక్తులందరిపై సమానంగా చర్యలు ఉండాలన్నది ఉద్యోగుల అభిప్రాయం. కానీ ఒకే ఘటనలో కొందరిని పక్కనపెట్టి, డ్యూటీలో ఉన్న ఉద్యోగిపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఎందుకన్న ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మారింది. సివిల్ విభాగంలో ఇలాంటి వ్యవహారాలు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సర్వేస్‌లోని పలు విభాగాల్లో కొందరి వ్యవహారశైలికి అమాయకఉద్యోగులు బలవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం**

ఒక ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేయడం కంటే.. ఘటనకు దారితీసిన పరిస్థితులు, పార్టీకి హాజరైన వారు, విధి సమయంలో జరిగిన కార్యకలాపాలు, సంబంధిత అధికారుల పాత్ర తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఉద్యోగులు కోరుతున్నారు. ఒకే ఘటనలో చర్యలు తీసుకునే విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తున్నాయా? లేక కొందరికి ఒక న్యాయం.. మరికొందరికి మరో న్యాయమా? అనే ప్రశ్నలకు సింగరేణి ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సివిల్‌లో ప్రక్షాళనకు ఏజీఎం రాజేందర్ కుమార్ శ్రీకారం?**

సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ విభాగం ఏజీఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేందర్ కుమార్.. విభాగంలో తప్పులకు తావులేదన్న సంకేతాలు ఇస్తున్నారన్న చర్చ కార్మిక వర్గాల్లో జరుగుతోంది. ఇటీవల ఓ ఉద్యోగిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలు ఇందుకు నిదర్శనంగా కార్మికులు పేర్కొంటున్నారు. అయితే సంబంధిత ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, తప్పిదంలో ఎవరి పాత్ర ఉన్నా వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. ఒకరిపై మాత్రమే చర్యలు తీసుకోవడం కాకుండా ఘటనకు బాధ్యులైన అందరి పాత్రను విచారించాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే సివిల్ విభాగంలో క్రమశిక్షణ, పనితీరుపై దృష్టి సారించడం చర్చనీయాంశంగా మారింది. విభాగంలో ప్రక్షాళనకు చర్యలు చేపడుతున్నారన్న అభిప్రాయాన్ని పలువురు కార్మికులు వ్యక్తం చేస్తున్నారు.

# దగాకోర్ పామాయిల్ కాంట్రాక్టర్

**ఎఫ్ఎఫ్‌బి ట్రక్కుల్లో నీళ్ళు బురద**

**చిమ్మచీకట్లో పేట్రేగిపోయిన అవినీతి**

**రైతు నోట్లో మన్నుకొట్టి బోగస్ తూకాలకోసం నయవంచన**

**నర్సెట్టకి చేరాల్సిన 4 లారీల్లో నిలువునా మోసం**

**మొత్తంగా 2టన్నుల అదనపు లాభం**

**దీని విలువ రూ 40వేలకు పైమాటే**

**ఇది కోట్లల్లో కుంభకోణం**

**ఫెడరేషన్‌కి రోజూ ఇలా ఎన్నిసార్లు వెన్నుపోటు పొడుస్తున్నారో**

**ఇందులో ఫెడరేషన్ పెద్దల హస్తం లేదని ఎలా అనుకోగలం**

**ఫ్యాక్టరీలో అన్‌లోడ్ సమయంలో ఎందుకు వదిలేస్తున్నారు**

**కిందినుంచి మీదిదాకా అంతా గోల్‌మాల్**

**కలెక్షన్ సెంటర్లలో గజ దొంగలు**

**నర్సెట్టలో యాజమాన్యం అప్రమత్తం కావాలి**



పెనుబల్లి/ప్రభాతవార్త

పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామ సమీపంలో ఎన్ఎస్‌పి కెనాల్ పక్కనే.., ఆదివారం రాత్రి సరిగ్గా 9గంటల 47 నిముషాలకు నాలుగు ముడి పామాయిల్ గెలలతో ఉన్న ట్రక్కుల్లో ఫుల్‌గా నీరు నిండిన దృశ్యాలు ప్రభాతవార్త కంట పడ్డాయి. ఇదేమిటి ఇలా లారీల్లో ఎఫ్ఎఫ్‌బి నిండుగా ఉండగా.., ఈపనులు ఎందుకు చేస్తున్నారో అర్థంకాక., విషయాన్ని నిశితంగా గమనిస్తే..రవాణా కాంట్రాక్టర్ల దగాకోర్ తనం బయటపడింది. ఈ నీరు బంచ్‌లమధ్యన పేరుకుని.., వాస్తవిక అదనపు బరువుకి చాలా అదనంగా నీతిమాలిన సంపాదనకు పాల్పడుతున్న భయంకర నిజాలు వెలుగు చూశాయి. లోతుల్లోకి వెళ్ళి తడిమి చూస్తే అసలు కలెక్షన్ సెంటర్ల వ్యవస్థే తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ని నిలువునా దోచేస్తున్నట్లు స్పష్టమవుతున్నది. ఈ చీకటి దౌర్జన్యపు నేపథ్యం ఈవిధంగా ఉన్నది. ఎర్రబంజర గ్రామ చుట్టుపక్కల రైతులు పండించిన పామాయిల్ గెలలను ఓ కలెక్షన్ సెంటర్ నిర్వాహకుడు ఆదివారం నాడు నాలుగైదు ట్రక్కుల్లో లోడ్ చేసుకున్నాడు. దీన్ని నర్సెట్టకి రవాణా చేయాల్సి ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా రాత్రి సమయానికల్లా వాటర్ లోడ్ చేసినట్లు వాహనాల భౌతిక పరిస్థితి చెబుతున్నది. పెనుబల్లి తిరువూరు జాతీయ రహదారి మీదనే నిర్భయంగా..మమ్మల్ని ఎవడేం చేస్తాడులే అన్న రీతిలో బరితెగించి మరీ ఈ పాడు పనికి పాల్పడటం నిజంగా చాలా బాధాకర విషయం. ఇంతిలా ఏమాత్రం జంకుగొంకూ లేకుండా చెలరేగిపోతున్నారంటే అసలు వీళ్ళ ధైర్యం ఏమిటనే ప్రశ్నలు పుట్టుకొస్తున్నాయి. ప్రభాతవార్త ప్రతినిధి అక్కడికి చేరుకున్నప్పుడు ఆ లారీల్లోంచి పెద్దఎత్తున నీరు కారిపోతున్నది. అసలా నీరు లారీల్లోకి ఎందుకు వచ్చిందో కాంట్రాక్టర్ ఖచ్చితంగా రైతులోకానికి సమాధానం చెప్పి తీరాలి. పత్రికలవారు వచ్చారు.. విషయం బయటికి పొక్కుతుందేమో. ,రైతులందరికీ తెలిస్తే వాళ్ళంతా గోల చేస్తారేమో అనే జంకుగొంకూ ఇక్కడ కనిపించలేదు. అంటే ఈ మాఫియా వెనకాతల ఎంత పెద్దతలకాయలున్నాయో., తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లోనే ఎంత వెన్నుదన్ను ఉన్నదో దీన్నిబట్టి అర్థం చేసుకువచ్చు. నిత్యం విచ్చలవిడిగా ఎన్నికోట్ల రూపాయల అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారో కూడా ఆలోచించాల్సిందే. కొన్నిచోట్ల మట్టి బురద తో కూడా నింపుకుని బోగస్ తూకాలు పొంది ఫెడరేషన్ సొమ్ము కొల్లగొడుతున్నట్లు తీవ్ర ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. దీనివల్ల ప్రాసెసింగ్‌లో రికవరీలు గణనీయంగా పడిపోయి ఈ పర్యవసానం చివరికి ధరల స్థిరీకరణపై పడుతుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐతే ఈ వాహనాలు నర్సెట్టకి వెళ్ళాల్సి ఉన్నదని తెలుస్తుండగా.,ఇవి అక్కడికి చేరేసరికల్లా ప్రభాతవార్త ఇచ్చిన ఈ కథనం రాష్ట్రమంతా పాకిపోతుంది. అందువల్ల అక్కడి సిబ్బంది అప్రమత్తమై.,పెనుబల్లి నుంచి రవాణా కాబడిన ఈ సరుకులో ఇంత పెద్దమొత్తంలో నీరు ఎందుకు వచ్చిందో నిలదీస్తే వీళ్ళ భాగోతాలు బయటపడతాయి. అక్కడి అధికారులు విధిగా ఈ పనిచేయాల్సిందే. కనీసం తనిఖీ అయినా జరపాలి. ఈ మండలంలో కలెక్షన్ సెంటర్ల అవినీతి అక్రమాలపై రేపటి నుంచీ సమస్త ఆధారాలతో సహా ఆశ్చర్యకర అంశాలను అందించడం జరుగుతుంది.

## ప్రజావాణి రద్దు

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు ఐదుగురు సభ్యుల బృందం ఈ నెల 21న జిల్లాలో పర్యటించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు, భూ సమస్యలు, ఆర్ఓఆర్ అమలు తదితర అంశాలపై జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, ప్రతి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ సమీక్ష సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి, రేపు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

సారపాక, ప్రభాతవార్త



ఏజెన్సీ ఏరియాలోని గిరిజన రైతులు, రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యలకు పరిష్కరించడానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.ఆదివారం సాయంత్రం భద్రాచలం డివిజన్ పర్యటనకు వచ్చిన ఆయనను సారపాక లోని ఐటిసి గెస్ట్ హౌస్ లో సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు.నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, పిఎంఆర్సీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎస్పీ దీవో శ్రీలత, ఏ ఎస్ డబ్ల్యూ ఓ హనుమంతరావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో..సర్పంచ్‌దే కీలక పాత్ర

**ఏన్కూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త**

:గ్రామానికి సర్పంచ్ అంటే కేవలం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..ప్రారంభోత్సవాలు చేసే వ్యక్తి మాత్రమే కాదు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి..వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ప్ర ణాళికలు రూపొందించడం..గ్రామసభలో అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించడం..సంబంధిత అధికారులతో స మన్వయం చేసుకోవడం..అందుబాటులో ఉన్న నిధులను నిబంధనల ప్రకారం సద్వినియోగం చేయడం సర్పంచ్ ప్రధాన బాధ్యతల్లో భాగం.తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామపంచాయతీలు పారిశుద్ధం..తాగునీటి సర ఫరా..వీధిదీపాలు..స్థానిక మౌలిక వసతులు..పన్నులు..ఫీజుల వసూళ్లు తదితర అంశాల్లో కీలక పాత్ర పోషిస్తున్నా యి.గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి..గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ)ద్వారా ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది.ముందుగా సమస్యల గుర్తింపు..ఆ తర్వాత ప్రణాళిక :సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏ పని ముందుగా చేయాలి..?ఏది తర్వాత చేయాలి..? అనే విషయంలో స్పష్టత ఉండాలి.ఇందుకోసం గ్రామాన్ని వార్డుల వారీగా పరిశీలించి సమస్యలను నమోదు చేయాలి.తాగునీరు..పా రిశుద్ధం..డ్రైనేజీ..అంతర్గత రహదారులు.. వీధిదీపాలు..చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి.పాఠశాలలు.. అంగన్‌వాడీ కేంద్రాల అవసరాలు.. స్మశానవాటికలు..క్రీడా మైదానాలు.. పంచాయతీ భవనం, కమ్యూనిటీ సదుపాయాలు వంటి అంశాలను కూడా గుర్తించాలి.అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అం దుతున్నాయా లేదా..రైతులు..మహిళలు..యువతకు అవసరమైన సదుపాయాలు ఏమిటి అనే అంశాలను పరిశీ లించి..సమస్యలను తక్షణ..మధ్యకాలిక..దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించుకోవాలి.గ్రామసభలే అసలు బలం :గ్రామంలో ఏ అభివృద్ధి పని చేపట్టాలనే విషయంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం.గ్రామసభల్లో ప్రజల నుం చి సమస్యలను స్వీకరించి..వాటికి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి..అవసరమైన తీర్మానాలు చేయడం ద్వారా పా లనలో పారదర్శకత పెరుగుతుంది.తెలంగాణలోని జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారిక సమాచారం ప్రకా రం గ్రామపంచాయతీ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామసభ ఆమోదించిన తీర్మానాల ఆధారంగా అ మలు చేస్తారు.అందువల్ల సర్పంచ్



ముందుగా ప్రజల సమస్యలను వినాలి..ఆ తర్వాత ప్రణాళిక రూపొందించాలి.. అనంతరం అవసరమైన నిధులు..అనుమతుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలి.నిధులు ఎక్కడి నుంచి..?గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఒకే నిధిపై ఆధారపడకుండా అందుబాటులో ఉన్న వివిధ వనరులను సమర్థం గా వినియోగించుకోవాలి.15వ ఆర్థిక సంఘం నిధులు..రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు..ప్రభుత్వ పథకాల నిధులు.. గ్రామపంచాయతీ సొంత ఆదాయం తదితర వనరులను నిబంధనల ప్రకారం వినియోగించుకోవచ్చు.ఇంటి పన్ను లు..ఆస్తి పన్నులు..నీటి పన్నులు..లైసెన్స్ ఫీజులు..వినియోగ రుసుములు తదితర స్థానిక ఆదాయ వనరుల వ సూళ్లను మెరుగుపరచడం కూడా గ్రామపంచాయతీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడంలో కీలకం.ఒక్కో పనికి..సరైన నిధి :మంచి గ్రామపాలనలో సమస్యను గుర్తించడం ఎంత ముఖ్యమో..దానికి సరైన శాఖ..సరైన పథకం..సరైన నిధిని గుర్తించడం కూడా అంతే ముఖ్యం.ఉదాహరణకు తాగునీటి సమస్య ఉంటే సంబంధిత గ్రామీణ నీటి సరఫరా విభా గం..మిషన్ భగీరథ తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలి.రహదారి సమస్య అయితే అది గ్రామపంచాయతీ పరిధిలోనా..పంచాయతీరాజ్ శాఖ పరిధిలోనా..ఆర్‌అండ్‌బీ లేదా ఇతర శాఖ పరిధిలోనా అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి.ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు అనువైన పనులను ఆ పథకంతో అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలి.

అంటే..ఖఖనిధులు లేవు కాబట్టి పని చేయలేంఖఖఅనే ఆలోచనకు బదులుగా..ఖఖఈ ప నికి ఏ శాఖ..ఏ పథకం..ఏ నిధి సరిపోతుంది?ఖఖఅనే దిశగా సర్పంచ్ ఆలోచించాలి.అధికార పార్టీ సర్పంచ్‌కు..మరింత బాధ్యత :అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌కు ప్రభుత్వం..ఎమ్మెల్యేలు..మంత్రులు..అధికారులతో సమన్వయం చేసుకునే అ వకాశం ఉండవచ్చు.అయితే ఆ అవకాశాన్ని పార్టీ ప్రయోజనాలకే పరిమితం చేయకుండా గ్రామంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఉపయోగించాల్సిన బాధ్యత ఉంటుంది.గ్రామ సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి ఎమ్మె ల్యే దృష్టికి తీసుకెళ్లడం..మండల..జిల్లా అధికారులతో నిరంతరం సమన్వయం చేయడం..అవసరమైన అంశాలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను సాధించేందుకు ప్రయత్నించాలి.ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.రాష్ట్రంలోని 12,706 గ్రామపంచాయతీలకు ముఖ్య మంత్రి ప్రత్యేక నిధి నుంచి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అదనపు నిధులు అందించనున్నట్లు కూడా ప్రభు త్వం ప్రకటించింది.ప్రతిపక్ష సర్పంచ్ అయితే..అభివృద్ధి ఆగిపోతుందా?సర్పంచ్ ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా గ్రామపంచాయతీ పరిపాలనను చట్టబద్ధమైన విధానంలో కొనసాగిం చవచ్చు.ప్రతిపక్ష సర్పంచ్‌కు ప్రధాన బలం పార్టీ అధికారంలో ఉండటం కాదు..పక్కా ప్రణాళిక..గ్రామసభ తీర్మానా లు..అధికారిక ప్రతిపాదనలు..పారదర్శకత..అధికారులతో నిరంతర సమన్వయం.రాజకీయ విభేదాలు ఉన్నప్పటి కీ మండల..జిల్లా స్థాయి అధికారులతో అధికారికంగా సంప్రదింపులు కొనసాగించాలి.ఎంపీడీవో..జిల్లా పంచాయతీ అధికారి..సంబంధిత శాఖల అధికారులకు సమస్యలపై లిఖితపూర్వక ప్రతిపాదనలు అందించాలి.గ్రామ సమస్య లను రాజకీయ విభేదాలకు అతీతంగా పరిష్కరించేందుకు ప్రయత్నించాలి.

ప్రతి సర్పంచ్ పాటించాల్సిన పది సూత్రాలు :1. తొలి 100 రోజుల్లో గ్రామంలోని ప్రధాన సమస్యల జాబితా తయారు చేయాలి. 2. వార్డుల వారీగా సమస్యలకు ప్రాధాన్యత క్రమం నిర్ణయించాలి. 3. గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాలు స్వీకరించాలి. 4. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)ను సమగ్రంగా రూపొందించాలి. 5. ప్రతి పనికి సరైన ప్రభుత్వ పథకం లేదా నిధి వనరును గుర్తించాలి. 6. ఎమ్మెల్యే..ఎంపీ..మంత్రులు..అధికారులతో రాజకీయాలకు అతీతంగా సమన్వయం చేయాలి. 7. గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులను బలోపేతం చేయాలి. 8. ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత..పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి. 9. పంచాయతీ రికార్డులు..లెక్కలు..ఆడిట్ అంశాలను నిర్లక్ష్యం చేయకూడదు. 10.ఐదేళ్లకోసారి కాకుండా ప్రతి సంవత్సరం గ్రామాభివృద్ధిపై ప్రజలకు వివరాలు అందించే విధంగా పారదర్శకత పాటించాలి.పార్టీ కంటే..గ్రామమే ముందు :సర్పంచ్ అధికార పార్టీకి చెందిన వారైనా..ప్రతిపక్ష పార్టీకి చెందిన వారైనా గ్రామంలోని ప్రజలందరికీ సమానంగా సేవ చేయడం మంచి పాలనకు ప్రాథమిక సూత్రం.ఎన్నికల సమయంలో పార్టీ జెండా ఉండొచ్చు..కానీ గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం ప్రజల సమస్యలే ప్రధాన అంశంగా ఉండాలి.గ్రామపంచాయతీ అభివృద్ధి ఎ న ం ల ం . . ని ద ం ల వినియోగం..రికార్డులు..ఆదాయాలు..పారిశుద్ధం తదితర అంశాలను జిల్లా స్థాయిలో పంచాయతీరాజ్ అధికారు లు పర్యవేక్షిస్తారు.గ్రామపంచాయతీలకు మార్గదర్శకత్వం ఇవ్వడం..అభివృద్ధి పనులను పరిశీలించడం..రికార్డుల ను తనిఖీ చేయడం..ఆడిట్ అంశాలను పర్యవేక్షించడం వంటి బాధ్యతలు జిల్లా పంచాయతీ వ్యవస్థకు ఉన్నాయి. అందువల్ల సర్పంచ్ తన గ్రామానికి ఖఖపథకాల కోసం ఎదురుచూసే నాయకుడుఖఖగా కాకుండా..

ఖఖపథకాలను..నిధుల ను గ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే నాయకుడుఖఖగా పనిచేస్తేనే పదవీకాలానికి సార్థకత చేకూరుతుంది.ప్రభాత వార్త దినపత్రిక విశ్లేషణ :నిధులు రావడం ఒక్కటే అభివృద్ధి కాదు..వచ్చిన నిధులను సరైన పనికి..సరైన విధానంలో..ప్రజల ప్రయోజనాల కు అనుగుణంగా వినియోగించడమే అసలైన గ్రామపాలన.గ్రామ సమస్యలను గుర్తించడం నుంచి గ్రామసభలో ప్రా ధాన్యతలు నిర్ణయించడం వరకు..నిధుల సమీకరణ నుంచి పనుల నాణ్యత పర్యవేక్షణ వరకు సర్పంచ్ పాత్ర కీల కం.రాజకీయ భేదాలకు అతీతంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ..ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది.గమనిక: ఏ పథకం కింద ఎంత నిధి అందుబాటులో ఉంటుంది..ఏ పనికి ఏ నిధి అర్హత ఉంటుంది..నిధుల వి డుదల విధానం వంటి అంశాలు ప్రభుత్వ ఉత్తర్వులు..మార్గదర్శకాలకు అనుగుణంగా మారవచ్చు.కాబట్టి ప్రతి ప్ర తిపాదనను సంబంధిత మండల..జిల్లా అధికారుల ద్వారా ధ్రువీకరించుకుని ముందుకు తీసుకెళ్లడం అవసరం.

---

## సర్పంచ్ గౌరవ వేతనాన్ని దేవాలయాలకు విరాళం

**కారేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎంచుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా 16 నెలల సర్పంచ్ గౌరవ వేతనాన్ని విరాళంగా ప్రకటించడంతోపాటు నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందజేస్తున్న మాదారం సర్పంచ్ ఉమా నరేష్ దాతృత్వానికి నిదర్శనం. మాజీ సర్పంచిగా పనిచేసిన అజ్మీర్ నరేష్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో గత ప్రభుత్వంలో మూడు పర్యాయాలు ఉత్తమ సర్పంచ్ అవార్డు లకు ఎంపికైన క్రమంలో అదే బాటలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వివరాల్లోకెళ్తే మాదారం సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఉమా నరేష్8 నెలల పదవీకాలంలో అభివృద్ధి పనులకు 4 కోట్ల మంజూరు చేయించడం విశేషం మాదారం గ్రామపంచాయతీలో ఎస్ టి కాలనీ రామాలయం లో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలకు వినాయక చవితి ప్రత్యేక పూజలు పాల్గొని రామాలయ అభివృద్ధికి 20వేల రూపాయలు వినాయక విగ్రహం 10వేల రూపాయలు 40 వేల 101 చీరలను ఎస్టి కాలనీ తండాలో గల ప్రతి ఒక్క కుటుంబలో ప్రతి ఒక్క మహిళకు నాణ్యమైన చీరలు అందజేశారు. అదేవిధంగా మాదారం బీసీ కాలనీలోని విగ్రహానికి 5000 రూపాయలు ఎస్టి కోయ కాలనీలో గల 5000 మరియు 4000 రూపాయలను గోవింద తండ విగ్రహానికి 5000 రూపాయలు మాదారంలో గల మిగిలిన వినాయక చవితి ఉత్సాహ కమిటీలకు సుమారు ఒక లక్ష 5వేలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూమదారం సర్పంచ్ గా ప్రభుత్వం అందజేస్తున్న 6500 గౌరవ వేతనాన్ని ఇప్పటివరకు వచ్చిన ఇక రానున్న 16 నెలలకు ఒక లక్ష 5వేల రూపాయలు వివిధ దేవాలయాల ఉపయోగించడం పనులకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు సర్పంచ్ గా 8 నెలల పదవీకాలంలో మాదారం గ్రామానికి 3 కోట్ల 20 లక్షలతో విద్యుత్ సబ్స్టేషన్ 20 లక్షల డ్రైనేజీ 20 లక్షలతో సిసి రోడ్డు 20 లక్షలతో మహిళా భవనాలు 30 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారు సహకారంతో గ్రామాన్ని మరింత ఉన్నతంగా అభివృద్ధిలో నడిపేందుకు కృషి చేస్తున్నా తెలియజేశారు తన అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్న కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు మంగ వార్డు సభ్యులు అజ్మీర శారద అజ్మీర రజిని అజ్మీర బాలాజీ పాయం మునిందర్ వంకుతోడు భారతి బానోత్ సౌందర్య నగేష్ వినాయక యూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ కిలారి అప్పారావు కిలారి వెంకటేశ్వర్లు గుర్రం నరసింహారావు తుమ్మోజు రామ్మూర్తి చిన్న సైదయ్య అజ్మీర రవి అజ్మీర మోతిలాల్ సిపిఐ నాయకులు పోతన పోయిన సహదేవ్ పోతన పో యిన రవి బి కిట్టు బానోత్ కోటేశ్వరావు పునేమ్ ఎర్రయ్య తిరుమలగిరి నరేష్ బట్టు నరసయ్య శ్రీనివాస్ రావు బడ్ల చారి రావుల నాగేశ్వరరావు దుప్పటి గోవిందు గారు ఏనుగు శివయ్య గౌరీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

---

## పాఠశాలల్లో"ఏక్ పెడ్ మా కే నామ్"

**కామేపల్లి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, విద్యార్థుల్లో మొక్కల పెంప కంపై అవగాహన కల్పించేం దుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా సుమారు 2,000 మొక్కలను పాఠశాలల ప్రాంగణాల్లో నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు పాఠశాల సిబ్బంది తీసుకునేలా ఎంఈఓ జి.వెంకట్, హెచ్ఎం లు అవగాహన కల్పించారు.పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమై న వాతావరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పాఠశాలలో మొక్కలను నిరంతరం సంరక్షించాలని సూచించారు."ఒక మొక్కను నాటడం మాత్రమే కాకుండా, దానిని పెంచి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పచ్చని పాఠశాలలు – ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది" అని ఎంఈఓ వెంకట్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బందికి విద్యాశాఖ తరఫున ఎంఈఓ అభినందనలు తెలిపారు.

# ఫిర్యాదు ఉంది.. నివేదిక ఉంది.. మరి చర్య ఏది?”

**ఎన్నికల వేళ రాజకీయ ర్యాలీ.. చర్యలు ఎక్క?**

**ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు..**

**ఫిర్యాదులు, నివేదికలున్నా నెలలు గడిచినా తుది నిర్ణయం ఏదీ?**

**శాఖాపరమైన చర్యలు ఎందుకు లేవు?**

**ఐటీడీఏ నుంచి నివేదిక వచ్చింది.. వివరణ ఇచ్చాం : తహసీల్దార్ శిరీష**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):

స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ కార్యక్రమంలో పాల్గొన్నారన్న ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు ముగిసి నెలలు గడుస్తున్నా ఈ వ్యవహారంపై విచారణ పూర్తయిందా? నివేదికపై ఏ నిర్ణయం తీసుకున్నారు? ఆరోపణలు నిజమైతే చర్యలు ఎందుకు లేవు? అన్న ప్రశ్నలు ఇప్పుడు అధికార వర్గాల్లోనే వినిపిస్తున్నాయి.

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో వార్డెన్‌గా పనిచేస్తున్న కిషన్.. తన భార్య పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన నేపథ్యంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కండువా ధరించి పాల్గొని, పార్టీ నినాదాలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగి ప్రత్యక్ష రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సిన నేపథ్యంలో ఈ ఘటనపై అప్పట్లోనే అభ్యంతరాలు వ్యక్తమైనట్లు సమాచారం.




### ఎన్నికల సమయంలోనే ఘటన.. ఇప్పటికీ తేలని వ్యవహారం

పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్ కూడా ఉందని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసినట్లు సంబంధిత అధికారులు కూడా వెల్లడించారు. ఫిర్యాదు అందినట్లయితే దానిపై విచారణ జరిపి, సంబంధిత ఉద్యోగి వివరణ తీసుకుని, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఎన్నికల సమయంలో జరిగిన ఘటనపై నెలలు గడిచినా తుది చర్యలు కనిపించకపోవడం ఎందుకు?



INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY :: BHADRACHALAM
TRIBAL WELFARE DEPARTMENT, BHADRADRI KOTHAGUDEM DIST.

Rc.No.A4/DD(TW)/940/2026

MEMO

Sub: TWD - Bhadradri Kothagudem Dist. - DD (TW) Bhadrachalam - Certain allegations against Sri A. Kishan, SA (Telugu), AHS Regallathanda, Laxmidevipally Mandal by P.Kranthi Kumar, S/o Sanjeeva Rao, R/o Kothagudem - Report Called for - Reg.

Ref: Complained by P.Kranthi Kumar, S/o Sanjeeva Rao, R/o Kothagudem, Dt:11.06.2026.

&&&

In the reference cited, P.Kranthi Kumar, S/o Sanjeeva Rao, R/o Kothagudem has submitted a compliant along with evidence copy of photos and videos in whatsapp and stated that, Sri A.Kishan, Teacher / Warden, Regallathanda has participated in Grama Phanchayathi Elections and support of congress party with slogan as Jai Congress Jai Congress. He is Government Employee and participated in political programme against the rule and requested to take necessary action against the individual.

Therefore, the Tahsildhar Laxmidevipally is directed to submit the report whether such compliant registered and any action taken against the above teacher by name A.Kishan AHS Regallathanda, Laxmidevipally Mandal as per election rules.

The report should be submit within week days further action for taking further action in this matter.

(THIS HAS GOT APPROVAL OF THE PROJECT OFFICER, ITDA BHADRACHALAM)

Encl: (As Above)

for Project Officer,
ITDA Bhadrachalam.

To,
The Tahsildhar Laxmidevipally.
Copy to the Head Master AHS Regallathanda.
Copy to the file.

అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఫిర్యాదు ఎక్కడ ఉంది? నివేదిక ఏం చెబుతోంది? ఉద్యోగి ఇచ్చిన వివరణపై శాఖ ఏ నిర్ణయం తీసుకుంది? అనే అంశాలపై స్పష్టత లేకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### ఫిర్యాదు లేదన్న అధికారుల మాటలకు భిన్నంగా..

ఈ వ్యవహారంపై కొందరు అధికారులు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఘటనపై పూర్తి సమాచారం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఏటీడబ్ల్యూఓ మాత్రం వార్డెన్ రాజకీయ ర్యాలీలో పాల్గొన్న అంశంపై సీపీఐ నాయకులు ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఒకే వ్యవహారంపై అధికారుల వద్ద భిన్నమైన సమాచారం ఎందుకు ఉంది? ఫిర్యాదు అందితే దాని ఆధారంగా తీసుకున్న చర్యలు ఏమిటి? సంబంధిత ఫైలు ప్రస్తుతం ఏ అధికారి వద్ద ఉంది? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### తహసీల్దార్ వివరణ ఇదీ..

ఈ విషయంపై లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీషను వివరణ కోరగా.. రేగళ్ల హాస్టల్ వార్డెన్‌పై వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఐటీడీఏ నుంచి నివేదిక వచ్చిందని తెలిపారు. అప్పటి కలెక్టర్ హయాంలోనే ఆ నివేదికను పంపించామని, పంచాయతీ ఎన్నికల సమయంలో తాను మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహించానని చెప్పారు. జిల్లా స్థాయిలో డీఆర్డీఓ అధికారి ఉండటంతో సంబంధిత వివరాలను ఆయనకు పంపించామని, ఐటీడీఏ నుంచి వచ్చిన నివేదికను పరిశీలించి దానికి సంబంధించిన వివరణను కూడా సమర్పించామని తహసీల్దార్ శిరీష స్పష్టం చేశారు.

### మరి తుది నిర్ణయం ఎప్పుడు?

ఫిర్యాదు.. నివేదిక.. వివరణ.. ఇలా ప్రక్రియలోని పలు దశలు పూర్తయినట్లు అధికారుల వివరణల ద్వారా స్పష్టమవుతున్నప్పటికీ, ఇప్పటివరకు సదరు ఉద్యోగిపై తుది శాఖాపరమైన నిర్ణయం ఎందుకు తీసుకోలేదన్నది మాత్రం సమాధానం లేని ప్రశ్నగానే మిగిలింది. ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల సమయంలో రాజకీయ కార్యక్రమంలో పాల్గొన్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు వాటి నిజానిజాలను నిబంధనల ప్రకారం తేల్చడం, తప్పు ఉంటే చర్యలు తీసుకోవడం లేదా ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టంచేయడం అధికారుల బాధ్యత. కానీ వ్యవహారం నెలల తరబడి పెండింగ్‌లో ఉండటానికి కారణమేంటో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

ఎన్నికల వేళ జరిగిన ఘటనపై ఫిర్యాదు ఉందా? నివేదిక ఉందా? వివరణ తీసుకున్నారా? అన్నీ ఉంటే.. తుది చర్య మాత్రం ఎందుకు లేదు? ఇదే ప్రస్తుతం రేగళ్ల హాస్టల్ వార్డెన్ వ్యవహారంలో ప్రధాన ప్రశ్నగా మారింది.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న



### అన్నదానం ఎంతో పవిత్రమైనది డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 20 సెప్టెంబర్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైనది అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం పాల్వంచలోని పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. పాతపాల్వంచలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాలతో పాటు ఆయన సతిమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని, కార్యక్రమాలను ప్రారంభించారు. పాతపాల్వంచ గడియ కట్ట వద్ద జి.డి.కి టీమ్ ఆధ్వర్యంలో, మంగబావి వీధి యూత్ శక్తీయూత్, గౌడ్స బజార్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో, పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెం, బొల్లోరిగూడెం, హైస్కూల్ రోడ్ లో ఏకదంతయూత్, రాంనగర్ కాంట్రాక్టర్స్ కాలనీలో పలు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గణేషుని అన్ని విఘ్నాలు తొలగించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, బానోత్ బాలునాయక్, పైడిపల్లి జయలక్ష్మి,నూకల సరిత, సీరపు సుగుణ, చెరుకు భాగ్యలక్ష్మి, నామా కీర్తి,నాయకులు ఎస్.ఎ జలీల్, యర్రంశెట్టి ముత్తయ్య, కొత్వాల సత్యనారాయణ, సాదం రామకృష్ణారావు, పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, కేషులాల్ నాయక్, పెండ్యాల శ్రీనివాసరావు, వజ్జల రాము, ఆటో దస్తగిరి, చిన్న పండు, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, పెండ్యాల రోజాలక్షి ్మ, కొప్పరపు మధు, వీరకుమార్, గుర్రం వెంకటరత్నం, బొందిల బాలు, సతీష్, బండారు తేజ, బర్ల అన్వేష్, బట్టా సాగర్, బండ్ల ప్రశాంత్, కొండపల్లి నాగరాజు, రెడ్డిమల్ల మణికంఠ, ఎనుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనాలతో తెలుగు భాషకు విశ్వవ్యాప్త ఖ్యాతి




### సాహిత్యంతోనే జ్ఞానం.. తెలుగు ఆప్షనల్‌తో ఐఏఎస్ సాధించా : ఐటీడీఏ పీఓ రాహుల్

భద్రాచలం, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త)

కవి సమ్మేళనాలు తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ అన్నారు.ఆదివారం స్థానిక పాలరాజు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన శ్రీశ్రీ కళావేదిక 176వ శతాధిక కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలుగు భాష, సాహిత్య వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కవులు తమ రచనల ద్వారా సమాజ ాన్ని చైతన్య పరచాలని సూచించారు. తాను తెలుగు మాధ్యమంలోనే విద్యాభ్యాసం చేసి, సివిల్స్ లో తెలుగును ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకుని ఐఏఎస్ సాధించానని తెలిపారు.గ్రంథాలయాల్లో అనేక పుస్తకాలు చదవడం తన విజయానికి దోహదపడిందన్నారు.అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 176వ కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కవులకు 'అక్షర కిరీటి' బిరుదులు ప్రదానం చేసి మెమొంటోలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రతినిధి తాళ్లూరి పంచాక్షరయ్య, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, పార్థసారథి, ఎస్.కె.అజిత్, తోటమల్ల సురేష్‌బాబు, నజీర్, ఎర్రంశెట్టి పూర్ణిమ, చర్ల ఎంఈఓ రమణ, గుమ్మడిపు దుర్గాప్రసాద్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.